నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 24 నవంబర్ 2023 : పేజీలు 13

# మిల్లెట్ బిస్కెట్‌ల తయారీపై నైపుణ్య శిక్షణ




**కడప మేజర్ న్యూస్:** ఏరువాక కేంద్రం ఊటుకూరులో అంతర్జాతీయ చిరుదాన్యపు సంవత్సరం సందర్భంగా వారం రోజుల పాటు యువ రైతులు, మహిళా రైతులు, అభ్యుదయ రైతులకు చిరుధాన్యాల విలువ జోడింపుపై నైపుణ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించారు, గురువారం రెండవ రోజు శిక్షణలో మిగతా 2లో

# పేదింటి ఆడపిల్లకు పెళ్లికానుక... "కళ్యాణమస్తు, షాదీ తోఫా"

**-నాల్గవ విడతగా జిల్లాలో 478 జంటలకు రూ.3.95 కోట్లు మంజూరు**

**-కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**కడప బ్యూరో మేజర్ న్యూస్:** పేదింటి ఆడపిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే.. అపురూపమైన గొప్ప కానుకలు.. వైఎస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాలు అని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం నాల్గవ విడత ఆర్థిక సాయాన్ని.. తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం నుండి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా బటన్ నొక్కి.. లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ వీసి హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు.. జిల్లా ఇంఛార్జి మంత్రి ఆది మూలపు సురేష్,ఎమ్మెల్సీ రామ చంద్రయ్య, ఎమ్మెల్యేలు రవీంద్ర రెడ్డి,రఘురామ రెడ్డి, హజ్ హౌస్ చైర్మన్ గౌస్ లాజం,మైనారిటీ కార్పొరేషన్ సభ్యులు హిదాయతుల్లా, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ పి. శివ ప్రసాద్ రెడ్డి, పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు పాకా సురేష్ లు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. ఈ పథకానికి సంబంధించి వైఎస్ఆర్ జిల్లాలో వివాహం చేసుకున్న అర్హులైన 478 జంటలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 3,95,10,000 లను మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అతిధులతో కలిసి మిగతా 2లో



**-జిల్లాలో 342 మందికి కళ్యాణమస్తు, షాదితోఫా కింద రూ.2.76 కోట్ల నగదు జమ**

**-కలెక్టర్ గిరీష పిఎస్**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైయస్సార్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా కింద జూలై- సెప్టెంబర్,2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 10,511 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.81.64 కోట్ల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించి 342 మంది జంటలకు రూ.2,76,05,000 లబ్ధి చేకూరింది. రాయచోటి కలెక్టరేట్లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ కలీం, డిఆర్‌డిఏ పిడి సత్యనారాయణ, సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీష పిఎస్, మాట్లాడుతూ ప్రభుత్వం పేద కుటుంబాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని ప్రతి పేద కుటుంబాలలోని వధువుల తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడం మిగతా 2లో



# జగన్ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాలి : ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** వినియోగదారులుగా ప్రజలు వస్తువు కొనే సమయంలో ఎంతగా ఆలోచిస్తామో, అలా ప్రజల కోసం తాపత్రయపడే నాయకుడిని రానున్న ఎన్నికలలో జగన్ ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కోరారు . గురువారం స్థానిక మునిసిపల్ 4వ వార్డు, నాలుగు సచివాలయం నందు ఆ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 2014 నుండి 2019 వరకు నియోజకవర్గంలోని ఏ ఒక్క లబ్ధిదారుడికైనా చంద్రబాబు సెంటు భూమి ఇచ్చి ఉంటే తాను రానున్న ఎన్నికలలో నామినేషన్ ఉపసంహరించుకుంటానని టిడిపి నాయకులకు సవాల్ విసిరారు. డిసెంబర్ 22వ తేదీ నాటికి నియోజకవర్గ జగనన్న కాలనీలలో నాలుగు వేల ఇల్లు నిర్మాణం చేసి గృహ ప్రవేశాలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గతంలో చంద్రబాబును దూషించి, నేడు టిడిపి జెండాను భుజాన ఎత్తుకున్నారని ఎద్దేవా చేశారు. నాలుగో వార్డ్ నందు దాదాపు 8 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా వై.ఎం.ఆర్ కాలనీ ఎంట్రెన్స్ నందు ఆర్చి నిర్మాణం, మున్సిపల్ కాంప్లెక్స్ మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు దాదాపు 22 కోట్ల 52 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. అనంతరం వార్డులో వైసీపీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదరపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# యురోనియం ప్రాజెక్ట్‌కు 2023 ప్రతిష్టాత్మక ఐఐయం ఫెలోషిప్ అవార్డు

**వేముల మేజర్ న్యూస్:** ఒరిషాలోని కేఐఐటి భువనేశ్వర్‌లో ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ నిర్వహించిన 77వ వార్షిక సాంకేతిక సమావేశంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి.కె.అస్నాని అధ్వర్యంలో 77వ వార్షిక సాంకేతిక సమావేశంలో వేముల మండలం లోని స్థానిక తుమ్మల పల్లి వద్ద ఉన్నటువంటి యురోనియం ప్రాజెక్ట్‌కి ప్రతిష్టాత్మక ఐఐయం ఫెలోషిప్ అవార్డు 2023 ను ప్రదానం చేశారు. మినరల్ ఓర్ ప్రాసెసింగ్, కెమికల్ ఇంజినీరింగ్ రంగంలో గొప్పకృషికి ఈ అవార్డు లభించింది. ప్రాజెక్ట్ జెనరల్ మేనేజర్ యంయస్ రావ్, టిసియస్ రెడ్డి సూపరింటెండెంట్ మిగతా 2లో



## ఘనంగా సరస్వతి పూజ గురువుకు సన్మానం



**కలసపాడు మేజర్ న్యూస్:** కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి శ్రీ కోదండరామ స్వామి కోలాటం భజన బృందం, సరస్వతీ పూజను రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత అయిన భజన పుల్లయ్య గారి చేతుల మీదుగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులైన ఆయన అల్లుడు ప్రసాద్ రావు మాట్లాడుతూ గ్రామాలలో కళాకారులను ఆదరించి అభిమానించి పోషించే గొప్ప దాతలు ఉన్నారని అలాంటి వారి ఆదరణ వల్ల జానపద కళలు అడుగంటి పోకుండా నేటికీ కళ్ళకు కట్టినట్టు మన సంప్రదాయాల పద్ధతిలో చెక్కభజన కోలాటం జడ కోలాటం లాంటి అనేక విన్యాసాలతో ప్రజలను ఆనందింప చేయడం కోసం గ్రామాలలో కోలాటం భజనలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పిండి మరి గ్రామంలో సరస్వతీ పూజను నిర్వహించి ఘనంగా పరిపూర్తి చేసినందుకు గురువును ఆయన అభినందించారు. అనంతరం గ్రామ కమిటీ పెద్ద టీచర్ రోసి రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో, పెద్దలకు ఇలా కోలాటం నేర్పటం భగవంతుడిచ్చిన పూజాఫలం అని కోలాట గురువును ప్రశంసించారు. అనంతరం గురువు ప్రసాదును నగదుతోను మరియు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రెడ్డి, గురువులు ఓబులేసయ్య, బాల గురయ్యా, కీబోర్డ్ టీచర్ రమణయ్య , కిరణ్, డోల్ రమణ, రిథంపాడ్, కృపా, సౌండ్ సిస్టం ప్రిపరేటర్ గురయ్యా, డప్పు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీకు ప్రయాణికులే దేవుళ్ళు : ఆర్ .ఎం. రాము



**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్ర రోడ్డురవాణా శాఖకు ప్రయాణికులే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని అన్నమయ్య జిల్లా రీజినల్ మేనేజర్ వి. రాము అలనాటి మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు చెప్పిన డైలాగులు ఆయన నేడు విడమరిచి తెలిపారు. గురువారం స్థానిక డిపో మేనేజర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీజియన్ పరిధిలోని అన్ని డిపోలో బస్టాండులలో తరచూ తనిఖీలు చేస్తూ ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారని తెలిపారు. స్థానిక బస్టాండు చిన్న చిన్న మరమ్మత్తులు చేయించుటకు చర్యలు తీసుకుంటున్నామని బస్టాండు పరిసర ప్రాంతంలో వర్షపు నీరు, మురికి నీరు చేరకుండా,టాయిలెట్లు మరమ్మతులు చేయించుటకు టెండర్లు పిలిచిన గుత్తేదారులు ఎవరు ముందుకు రావడం లేదని, అంగళ్లలో, హొటళ్లలో ఆహార పానీయాలు తినుబండారాలు అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకున్నామని. ఆర్టీసీలో లగేజీలను చేరవేసే వారోత్సవాలను డిపో పరిధిలోని బస్సులన్నీ కండిషన్లో ఉండు విధంగా చూస్తున్నామని ఆయన తెలిపారు. ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బోదేషావలి చేసిన ఫిర్యాదు పై ఆయన స్పందిస్తూ ఆర్టీసీ ప్రాంగణంలో యూనియన్లతో మాకు సంబంధం లేదని ఏ యూనియన్ వారైనా ఆటోలలో ప్రయాణికులను బస్టాండుకు తీసుకురావచ్చుని అలా నిర్బంధించిన ఇతర యూనియన్ నాయకులపై కేసు పెడతామని బోదేషావలికి తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ బండ్ల కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుబ్బమ్మ, పాల్గొన్నారు.

## భాజపా రాజంపేట పార్లమెంట్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా బాలజ్యోతి నియామకం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా మదనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది బాలజ్యోతి నియమితులయ్యారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ నియామక ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా గురువారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన బాలజ్యోతి మాట్లాడుతూ తనకు భారతీయ జనతా పార్టీ అంటే ఎంతో అభిమానమని,మోడీ ఆశయాలే స్ఫూర్తిగా కమలంలో చేరానని,తనకు పార్టీ కండువా కప్పి పురందేశ్వరి సాదరంగా ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. తనకు ఈ పదవి అప్పగించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ,ఎం.ఎస్.రావు మరియు సహకరించిన స్థానిక బిజెపి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.

## మా ఆవేదన వినండి: ఆర్టీపీపీ డ్రైవర్లు

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎం.వి.ఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నందు ఫ్లయాస్ రవాణా చేయు ట్యాంకర్లు టిప్పర్లు డ్రైవర్లు గురువారం సాయంత్రం వాహనాలు నిలుపుదల చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డ్రైవర్ శివ మాట్లాడుతూ మీడియా ద్వారా సి ఈ కీ విన్నవించుకున్నారు. గతంలో రోజుకు నాలుగు దశలవారీగా ఫ్లయాస్ తీసుకు వెళ్ళటానికి ఉండేదని,ప్రస్తుతం అది కాస్త ఐదు దశలుగా చేశారని చేర్చిన దశ ఎటు గాని సమయం లో పిలుస్తున్నారని అందువల్ల నిద్రాహారాలకు దూరమవుతున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సి ఈ పరిశీలించి మా డ్రైవర్ల ఆవేదనకు తగు న్యాయం చేయాలని కోరారు. ఈ ధర్నాలో సూపర్వైజర్లు డ్రైవర్లు పాల్గొన్నారు.



## మిల్లెట్ బిస్కెట్ల తయారీపై నైపుణ్య శిక్షణ



**(మొదటి పేజీ తరువాయి)** భాగంగా జొన్న, సొద్ద, కొర్ర, రాగులతో బిస్కెట్ ల తయారీ గురించి ప్రయోగాత్మక తరగతుల ద్వారా శిక్షణ ఇచ్చారు ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి మురళీకృష్ణ ఆరోగ్యవంతమైన జీవన విధానంలో చిరుధాన్యాల పాత్ర గురించి వివరించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ వీరయ్య, చిరుధాన్యపు పంటల సాగు ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిడి ఆత్మ పద్మలత ఏరువాక కేంద్రం, విస్తరణ శాస్త్రవేత్త, ఎస్ రామలక్ష్మి, దేవి యువ రైతులు, మహిళా రైతులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్లకు పెళ్లి కానుక.. "కళ్యాణమస్తు, షాదీ తోఫా"

**(మొదటి పేజీ తరువాయి)** లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు, చదువును ప్రోత్సహించడం కోసం పదో తరగతి నిబంధనను అమలు చేస్తూ.. ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఏడాదిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ పథకానికి సంబంధించి అర్హులను ఎంపిక చేసి.. లబ్ధిదారులకు కళ్యాణమస్తు, షాదీ తోఫాలను పెళ్లినకుమార్తె తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు.అరులైన వారు పెళ్లి అయిన 60 రోజుల్లోపు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం అధికారులు దరఖాస్తులను పరిశీలించి.. క్షేత్రస్థాయిలోనూ విచారించి అర్హుల జాబితాను ప్రకటిస్తారన్నారు. అలాగే, రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, డీఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఆయా సంక్షేమ శాఖల అధికారులు, లబ్ది పొందిన వధూవరులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**(మొదటి పేజీ తరువాయి)** కోసం వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదితోఫా వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.అర్హులందరికీ పారదర్శకంగా అమలు చేస్తున్న ఈ పథకాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లాలోని 342 మంది అర్హులకు సంబంధించి రూ. 2,76,05,000 రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కల్యాణ మస్తు, షాదీ తోఫా వివరాలు ఎస్సీ, ఎస్టీలు -రూ. 1,00,000,ఎస్సీ, ఎస్టీ కులాంతర వివాహం - రూ. 1,20,000 బీసీలు- రూ. 50,000,బీసీ కులాంతర వివాహం- రూ. 75,000, మైనారిటీలు - రూ. 1,00,000 వికలాంగులు - రూ. 1,50,000,గుర్తింపబడిన భవన నిర్మాణ కార్మికులు - రూ. 40,000 అందించడం జరుగుతుందన్నారు.

## యురోనియం ప్రాజెక్ట్‌కు 2023 ప్రతిష్టాత్మక ఐఐయం ఫెలోషిప్ అవార్డు

**(మొదటి పేజీ తరువాయి)**(మెకానికల్), విపిన్ కుమార్ శర్మ అదనపు సూపరింటెండెంట్ (మిల్లు)లు యుసిఐఎల్ యొక్క సాంకేతిక పరిశోధన పనిని ఈ సమావేశం లో ప్రదర్శిస్తున్నారు. ఈ సంవత్సరం నవంబర్ 22 నుండి 24 వరకు షెడ్యూల్ చేయబడిన 77వ ఐఐయం-ఏటీఎం అధునాతన పదార్థాలు, ప్రక్రియలు, సంప్రదాయ ఫెర్రస్, నాన్-ఫెర్రస్ లోహాలు, మెటీరియల్‌ల క్యారెక్టరైజేషన్ మొదలైన వాటికి సంబంధిం చిన విస్తృత వర్ణపటాలను కలిగి ఉంటుంది అని అన్నారు. ఏటీఎం (వార్షిక సాంకేతిక సమావేశం) వార్షిక ప్రధాన కార్యక్రమం. ఐఐయంలో మెటలర్జిస్ట్‌లు మరియు మెటీరియల్ శాస్త్రవేత్తలు / ఇంజనీర్లు, పరిశ్రమలు, విద్యాసంస్థలు ఆర్‌డి సంస్థల యొక్క అన్ని ప్రధాన రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, వారి ఆలోచనలు, జ్ఞానం మరియు అనుభవాన్ని మార్పిడి చేసుకోవడానికి ఈ సమావేశంలో పాల్గొంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎయస్ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనా, అలాగే ఒడిశా టెక్నికల్ ఎగ్జిబిషన్‌ను జేఎస్ డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ మరియు ఐఐయం వైస్ ప్రెసిడెంట్ సజ్జన్ జిందాల్ ప్రారంభించారు. అనంతరం పలువురు అంతర్జాతీయ మరియు జాతీయ ప్రఖ్యాత వక్తలు ప్లీనరీ ఉపన్యాసాలు ఇచ్చారు. అవార్డులను కేంద్ర ఉక్కు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే అందించారు.అక్కడ ఒరిషా రాష్ట్ర గొప్ప సంస్కృతి మరియు వారసత్వాన్ని చాటిచెప్పేందుకు గొప్ప సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శించబడింది.

# ప్రకృతి కరుణించకనే వర్షాలు లేవు...

**-జగనన్న ప్రభుత్వంలోనే రైతుల సంక్షేమం**
**-ఎమ్మెల్యే రాచమల్లు చొరవతోనే సాగునీరు**
**-ఇంచార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి..**

**రాజుపాళెంమేజర్ న్యూస్:** సాగు చేసిన పంటలకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కృషితోనే సాగునీరు అందుతుందని ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డి అన్నారు గురువారం ఆయన గాదె గూడూరు గ్రామంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ గత రెండు నెలల క్రితమే రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే రాచమల్లు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సాగునీరు విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు ప్రకృతి వైపరీత్యాల వల్ల వర్షాలు సకాలంలో కురవక రైతులు ఇబ్బందులు పడ్డారని ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మైలవరం ప్రధాన కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టి రైతులకు సాగునీరు అందేలా పాటుపడడం జరిగిందన్నారు ప్రస్తుతం ఈ సాగునీరు వల్ల బీడు పొలాలు కూడా సాగునీరు అందుతుందన్నారు జగనన్న ప్రభుత్వంలో పంటలు నష్టపోయినప్పుడు నెలలోపే పంట నష్టపరిహారం అందించిన ఘనత తమకు దక్కుతుందన్నారు రైతులందరికీ రైతు భరోసా సకాలంలో రాయితీ విత్తనాలు అందించడం జరిగిందన్నారు కోట్లాది రూపాయలు రైతుల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసిందని గుర్తుంచుకోవాలన్నారు. రైతనంగానికి చేసిన మేలును చూసి మాట్లాడితే బాగుంటుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఎమ్మెల్యే రాచమల్లు సహకారంతో రైతులకు జరిగిన మేలును చూసి మాజీ జెడ్పిటిసి సభ్యుడు మహేశ్వర రెడ్డి మాట్లాడితే బాగుంటుంది అని మండల వైసీపీ కన్వీనర్ గుద్దేటి రాజారాం రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు పర్లపాడు గ్రామం నుంచి అర్కకట వేముల, చిన్న శెట్టిపల్లె రాజుపాళెం, వెలవలి గ్రామ పొలాలకు సాగునీరు అందుతుందంటే అది ఎవరి సహకారంతో రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలుసుకొని మాట్లాడు అని హితవు పలికారు గత 20 ఏళ్లుగా కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించలేదు అన్నారు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టి రైతాంగం కోసం అహర్నిశలు పాటు పడుతున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు జి రెడ్డి అంజని కుమారి సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి సర్పంచ్ పోలా వరలక్ష్మి ఉప ఎంపీపీ సుబ్బరత్నమ్మ మండల వైసీపీ నాయకులు పోలా వెంకటరెడ్డి గౌతమ్ రెడ్డి శివ శంకర్ రెడ్డి శ్రీనివాసులరెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## పరిశుద్ధ.పౌలు ఆలయాన్ని సందర్శించిన తెలుగు గంగ ప్రాజెక్ట్ అధికారులు

**కలసపాడు మేజర్ న్యూస్ :**కలసపాడు సగిలేరు నది ఒడ్డున ఉన్న 136 సంవత్సరాల పరిశుద్ధ.పేతురు, పరిశుద్ధ.పౌలు దేవాలయాన్ని తెలుగుగంగ అధికారులు సందర్శించారు. బ్రిటిష్ కట్టడం పరిశీలించి అభినందించారు.అనంతరం చర్చికి ఉత్తరం ఉన్న తెలుగుగంగ అక్విడేట్ దగ్గరకు వచ్చి దేవాలయం దగ్గరకు వచ్చి మెట్లను పరిశీలించారు. దేవాలయ చరిత్ర గురువు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ సంజయ్ మధుబాబు, బేబీ సరోజ,రవి క్రీస్తు దారి, పి. వి. బాలాజీ రావు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. శ్రీ యస్. ఉమామహేశ్వర్ రావు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎం. చిన్న రామస్వామి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కె.జి. రవిచంద్ర కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు సిబ్బంది బి.మదన్ మోహన్ యాదవ్, కె.జె.ప్రవీణ్ (చిన్ను) తదితరులు పాల్గొన్నారు.

# గంగాయిపల్లెలో అత్తను చంపిన అల్లుడు

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు , మండలం లోని ఎగువ రామాపురం గ్రామ పంచాయతీలోని గంగాయపల్లి గ్రామంలో అత్త ప్రాణాన్ని బలిగొన్న అల్లుడు సునీల్ అత్తను నరికి చంపి అగాయిత్యానికి పాల్పడినవిషయం గ్రామంలో భయాందోళనకుగురి చేసింది . ఈ విషయంపై గురువారం కలసపాడు పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి విలేకరుల తో మాట్లాడుతూ కుటుంబంలో భూ సమస్యలు ఆస్తి గొడవలతో జరిగిన దారుణమని తెలిపారు. మండలం లోని గంగాయ పల్లి గ్రామ పొలాలలో బుధవారం రాత్రి బాలమ్మ అనే మహిళను అల్లుడు సునీల్ గొడ్డలితో నరికి నందున అక్కడిక్కడే మృతి చెందిందని తెలిసిన వెంటనే బంధువులు భయాందోళనలతో సంఘటన స్థలానికి వెళ్లారు విషయంపై విచారించగా పోలాల్లోనికి పోయి న అత్తా అల్లుడి మధ్య వాదన జరిగి గొడ్డలితో నరికినట్లు తెలిసింది .వెంటనే పోలీసులకు





సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరిన పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, కలసపాడు ఎస్సై నాగమురళి, పోలీస్ సిబ్బందితో విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సకాలంలో డీడీలు చెల్లించండి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** చౌక దుకాణాల డీలర్లు సకాలంలో డి.డిలు చెల్లించి నిత్యవసరుకులు ప్రజలకు అందజేయాలని ఎన్ఫోర్స్మెంట్ డిటిఉస్మాన్ సాబ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో చౌక దుకాణాల డీలర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యము, కందిపప్పు, చెక్కర సరుకులకు డిడిలు చెల్లించాలని, తీసుకెళ్లిన సరుకులు 15 వ తేదీలోపు లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఎండియు వాహనాల ద్వారా ప్రజలకు సక్రమంగా రేషన్ బియ్యం సరుకులు అందించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, కచ్చితంగా గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు బియ్యము ఇతర సరుకులును అందచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రెడ్డన్న చౌక దుకాణాల డీలర్లు కృష్ణారెడ్డి,ఓబులేసు, శివ మల్లప్ప నాయుడు బాలభాస్కర్ రెడ్డి,రెడ్డయ్య,ఎం.డి.యు డ్రైవర్లు తదితరుల్ను పాల్గొన్నారు.



## వెనుకబడిన పత్ర సోదరుల సంక్షేమం కోసం రాజీలేని పోరు

**- పత్ర సంఘ రాష్ట్ర నేత విజయ్ కుమార్**

**పులివెందుల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దయనీయ మైన పరిస్థితుల్లో జీవిస్తున్న, వెనుకబడినవర్గమైన పత్రకులస్తుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని, దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి గురైన పత్ర కులస్తులు , స్వర్ణకారుల వద్ద దిన కూలీలుగా, భవన నిర్మాణ కార్మికులుగా, చేతివృత్తుల ద్వారా పొట్ట పోషించుకునే స్థితిలో జీవిస్తున్నారని, వారికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, పత్ర కార్పొరేషన్ ను బలోపేతం చేసి నిధులు కేటాయించాలని, విరివిగా రుణాలు అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని, సంఘ రాష్ట్ర అధ్యక్షులు లాయర్ కృష్ణమూర్తి నాయకత్వంలో, వారి హక్కుల పోరాటానికి శాయశక్తుల కృషి చేస్తానని పత్ర సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సారె విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఇటీవల పత్ర సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన విజయ్ కుమార్ అభినందన సభ గురువారం పట్టణంలోని కదిరిరోడ్ లోగల విజయ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో, ఆయన అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. సన్మానసభకు హాజరైన విజయ్ కుమార్ అభిమానులు ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వైయస్సార్సీపి మైనారిటీ నాయకులు మహబూబ్ పీరా, అమాన్ ఆప్టికల్స్ అమానుల్లా, ఉపాధ్యాయులు జిలాని, చంద్రమోహన్, నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు శ్రీనివాసులు, శివప్ప,ఫిరోజ్, బాషా,ఎర్రగుడిపల్లి యూత్ బిరుసు ప్రతాప్ ,గణేష్, రిజ్వాన్, కలాం , నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## డ్వాక్రా సంఘాలు బలోపేతం కావాలి

**వీరబల్లి మేజర్ న్యూస్:** సంఘాలు బలోపేతం అవ్వాలని మండల అభివృద్ధి అధికారిణి మల్లీశ్వరి పేర్కొన్నారు.బుధవారం స్థానిక వైయస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో జరిగిన మండల సమాఖ్య కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. పొదుపు సంఘాల ద్వారా పేదరికం క్రమేణా తగ్గుచున్నట్లు గణాంకాలు తెలియజేయడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు.తీసుకొన్న రుణాలు సక్రమంగా చెల్లించి పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవాలని సూచించారు.మహిళా సంఘాల సమావేశాల్లో బాల్యవివాహాలపై చర్చించాలన్నారు.ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తీసుకొన్న రుణాలను సక్రమంగా చెల్లించేలా సిబ్బంది బాధ్యత తీసుకోవాలని,ఎప్పటికప్పుడుబకాయి పడ్డ సంఘాలతో సమావేశమై చేర్చించేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియం ఖాదర్ వలి,స్త్రీనిధీ మేనేజర్ హరీష్,మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కార్యదర్శి లలిత,ఉపాధ్యక్షురాలు ఆధిలక్షుమ్మ,సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా పుట్టపర్తి సాయిబాబా జయంతి

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని సాయిబాబా మందిరంలో పుట్టపర్తి సాయిబాబా 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం సాయిబాబా మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఏవి లక్ష్మీదేవమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్టపర్తి సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి పంచిపెట్టి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబా జయంతిని పురస్కరించుకొని స్థానిక రాఘవన్ స్కూల్ విద్యార్థులకు సాయిబాబా పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 22 మంది విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మీ దేవమ్మ మాట్లాడుతూ పుట్టపర్తి సాయిబాబా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీవీ రెడ్డి, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, నారాయణస్వామి రెడ్డి, షాను, గట్టు చంద్ర, సాయిబాబా భక్తులు, పాల్గొన్నారు.



## ఆర్టీసీ డ్రైవర్ హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు

**కలికిరి మేజర్ న్యూస్ :**ఆర్టీసీ డ్రైవర్ హత్య కేసులో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు సి ఐ సురేష్ కుమార్, ఎస్సై రహిముల్ల తెలిపారు. పోలీసులు కథనం మేరకు మండలంలోని గుట్టపాలెం పంచాయతీ, నల్లగుట్ట హరిజన వాడకు చెందిన ఆర్టీసీ డ్రైవరు సాలి రవి కుమారుడు హేమంత్ తన కుమార్తె హర్షిత మృతికి కారణమనే అనుమానముతో, పీలేరు ఆర్టీసీ డెపోలో మెకానిక్ గా పనిచేసే ఆనంద, అతని బావ మరిది అంజనేయులు మరియు భార్య లక్ష్మీదేవి, లీలావతితో కలిసి కుట్ర పన్ని, ప్రస్తుతము హేమంత్ చింతామణి జైలులో వున్నందున, అతని తండ్రి రవిని అంతమొందించాలని పలుమార్లు ప్రయత్నించి, నవంబర్ 13 తేదీన ఉదయం 9.10 గంటలపుడు రవి తన ద్విచక్ర వాహనం పై నల్లగుట్ట హరిజనవాడ నుండి డ్యూటికి వెళ్ళుటకు కలికిరికి వస్తూండగా వూరికి సమీపములో లక్ష్మయ్య బొప్పాయి తోట వద్ద ఆటోలో కాపు కాసిన ఆనంద, అతని బావ మరిది అంజనేయులు, రవి అక్కడికి రాగానే అడ్డుకొని, వెనుక వైపు నుండి ఆనంద ఇనుప రాడ్డుతో రవి తల వెనుక బలంగా కొట్టడముతో క్రింద పడిపోగా, వెంటనే ఇద్దరు కలిసి రవిని చనిపోయేదాకా రాడ్లతో అతని తలపై బలముగా చితకబాది, శవాన్ని ఆటోలో వేసుకొని వెళ్ళి, రవికి చెందిన బ్యాగు, హత్యకు ఉపయోగించిన రెండు రాడ్లను అగ్రహారం వెళ్ళే రోడ్డులో గార్గేయ నదిలో పారవేసి, శవాన్ని రైలు ట్రాక్ పై పడవేసి ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయత్నించారు. శవాన్ని అదే రోజు రాత్రి రైలు తొక్కించుకొని వెల్లడముతో, రాబడిన సమాచారముతో కదిరి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి రైల్వే పోలీసు ఇన్స్పెక్టర్ డి.నాగరాజు పరిశీలించగా అది హత్యగా తెలడముతో కలికిరి పోలీసులకు ఉన్నతాధికారుల ద్వారా కేసు అప్పగించారని, దీంతో కేసును ప్రతిష్టాత్మకముగా తీసుకొన్న వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సురేష్ కుమార్, కలికిరి ఎస్ ఐ.రహీముల్లాతో కలిసి అన్నమయ్య జిల్లా ఎస్ పి బి కృష్ణా రావు, రాయచోటి డి.ఎస్.పి మహబూబ్ బాష ఆదేశాల మేరకు సత్వరమే కేసును చేదించి, తమ సిబ్బంది ఏ ఎస్ ఐ మదుసూదనాచారి, మహమ్మద్ అలీ, రవిశేఖర్ (టెక్నికల్ వింగ్), మణిరత్నం, నాగరాజు, సతీష్, అబ్దుల్లా, అమరనాథ్, జిలానీ, తేజోవతి, హెూం గార్డులు నిజాముద్దీన్, ప్రతాప్ రెడ్డి లతో కలికిరి – పీలేరు రోడ్డు నందు అంకాలమ్మ గుడి వద్ద కాపు కాచి మదనపల్లె వైపు పారిపోతున్న ముద్దాయిలు ఆనంద, అతని బావమరిది, అంజనేయులు ను వారికి సహకరించిన ఆనంద భార్య లక్ష్మీదేవి, లీలావతిని అరెస్టు చేసి, హత్యకు ఉపయోగించిన రాడ్లను, ఆటో ను సీజ్ చేసి రిమాండుకు తరలించినట్లు ఆయన తెలిపారు. కేసును వాయల్పాడు సిఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## రాష్ట్ర అభివృద్ధి పథంలో నడవాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలి

**- ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి**

**దువ్వూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడవాలంటే 2024 లో మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని మండల ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మండలం లోని కానగూడూరు సచివాలయంలో కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ జయ చంద్రారెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మేనిఫె స్టోలో చెప్పిన విధంగా 99 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు నవరత్నాల్లో ఏవైతే చెప్పారు అంతకంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు అమ్మబడి, విద్యా డివెన, రైతు భరోసా, డ్వాక్రా మహిళల రుణమాఫీ, రైతు ఆసరా, మహిళల కు భరోసా, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు సంక్షేమ పథకాల రారాజుగా జగన్మోహన్ రెడ్డి పిలుస్తారు అన్నారు ఒక్క మా రాష్ట్రానికే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుం దన్నారు అనంతరం కొత్తపల్లి సచివాలయంలో మూడు రోజులకు వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్, మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ చిరాకి మహబూబ్ బాషా, సచివాలయ కన్వీనర్ యెమి రెడ్డి చంద్ర ఓబులరెడ్డి, వైసీపీ నాయకులు సానేపల్లె కిరణ్ కుమార్ రెడ్డి, కామనూరు సురేంద్ర వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తహసిల్దార్‌కు వినతిపత్రం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తపల్లె పంచాయతీలో ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం సరియైన సమయానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు... పంచాయతీలో దాదాపుగా 28 వేల మంది జనాభా గలరు వీరిలో ఎక్కువగా మధ్యతరగతి వారు. దిన కూలీలు వారు జీవిస్తున్నారు. అమృత నగర్. వివేకానంద కాలనీ. ప్రకాష్ నగర్ జేమ్స్ పేట యానాది కాలనీ.. కొత్తపల్లి గ్రామం మత్స్య కాలనీ లింగాపురం ఖాదర్ బాద్, మూలవారిపల్లె, కానపల్లె, గ్రామాల ప్రజలు రేషన్ బియ్యం వాహనం సరైన టయానికి రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ వాహనదారులు కూడా 1 రోజు 2. రోజులు మాత్రమే నిత్యవసర సరుకులు ఇవ్వడం జరుగుతున్నది. గత టిడిపి ప్రభుత్వంలో 5 రకాల నిత్యావసర సరుకులు ఇచ్చేవారు ఇప్పుడు కూడా అంది ఇవ్వవలసినదిగా కోరారు. డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చిన వారిలో. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్. పంపావతి నాగ సుబ్బరాయుడు. దేవాంగ కార్యదర్శి మల్లేష్. ఎస్సీ ఎస్టీ కార్యదర్శి బాలరాజు. మహేష్ కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మసీదులు,దర్గాల అభివృద్ధికి కృషి

**- ఎంపీ,ఎమ్మెల్యేల సహకారంతో సమస్యల పరిష్కరానికి చర్యలు**

**- అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా వెల్లడి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గంలో మసీదులు,దర్గాలను అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా క్షేత్రస్థాయిలో సందర్శించారు. గురువారం నియోజకవర్గంలో 10 మసీదులు,2 దర్గాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించడం జరిగింది.అలాగే ఆయా కమిటీలతో సమావేశమై స్థానికంగా నెలకొన్న సమస్యలు,అవసరాలు గురించి చర్చించారు.అదేక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్ మరియు మౌజంలకు ఇస్తున్న గౌరవ వేతనం గురించి ఆరాతీశారు.ఇందులో భాగంగా పలువురు తమకు గౌరవ వేతనం వచ్చేలా చూడాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మరియు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సహకారంతో సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లి వాటిని పరిష్కరించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.అలాగే రాజంపేట,నందలూరులో మక్దుం బాబా దర్గా ఉరుసు వేడుకల్లో పాల్గొన్నారు.కాగా ఈ పర్యటనలో పలువురు మసీదు,దర్గా కమిటీల పెద్దలు అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లాను శాలువా,పూలమాల, పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి అమీర్ బాషా,రాష్ట్ర హైవేస్ డైరెక్టర్ గుల్జార్ బాషా,రాజంపేట ఖాజీ అష్రఫ్ అలీ,మత పెద్దలు పాల్గొన్నారు.

## కులగణనపై ఇంటింటికి అవగాహన



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** త్వరలో ప్రభుత్వం చేపట్టబోయే కులగణనపై అవగాహన కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం సూచనల మేరకు అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కులగణన గురించి ఇంటింటికి తిరుగుతూ కులగణన అవగాహన పత్రాన్ని పంపిణీ చేసి, కులగణన ప్రక్రియ ఏ విధంగా చేపట్టల్లో వివరించడం జరుతోందని నూర్ బాష ముస్లిం సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాయచోటి నియోజకవర్గంలోనీ లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాలలోని అనేక గ్రామాల్లో పర్యటించి దూదేకులకు కులగణన గురించి వివరించి అవగాహన పత్రాలు వారికి ఇవ్వడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో రాయచోటి అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్ భాష, రాష్ట్ర నాయకులు కొండూరు మహమ్మద్ షఫీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడిపల్లి ఫకీర్ సాబ్, రాయచోటి తాలూకా ఉపాధ్యక్షులు ఎల్లటూరు సిద్దిక్ బాషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెండికట్ల జాఫర్, అన్నమయ్య జిల్లా సలహాదారులు చెప్పలి పీరు సాబ్, ప్రచార కార్యదర్శి పగిడిపల్లి అల్లాబక్ష్, రాయచోటి కోశాధికారి అడివికాల సత్తార్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి అపూర్వ స్వాగతం

**- ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం ఎన్టీఆర్ కళ్యాణమండపంలో నేడు అనగా శుక్రవారం జరిగే బీసీ సాధికార సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యేందుకు గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మదనపల్లికి విచ్చేశారు.దీంతో ఆయనకు టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయం వద్ద టిడిపి-జనసేన శ్రేణులు ఘనస్వాగతం పలికాయి.ముందుగా రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు,టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ మరియు తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి రాటకొండ మధుబాబు,బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఇందులో భాగంగా అక్కడికి విచ్చేసిన నాయకులతో కాసేపు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.నాడెండ్ల విద్యాసాగర్,నవీన్ చౌదరి బాలు స్వామి,సీడ్ మల్లికార్జున నాయుడు మరియు జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్,రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,ఐటీ కో కోఆర్డినేటర్ రాజేష్,ఐటీ విభాగ నాయకులు లక్ష్మి నారాయణ,జనార్దన్,నవాజ్,నరేష్ తదితరులు నరేష్ కుమార్ రెడ్డికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



# కడప జిల్లా డీఈఓపై లోకాయుక్త విచారణ

**-విచారణాధికారిగా ఏపీఆర్ఐఐ రాష్ట్ర సెక్రెటరీ ఆర్.నరసింహారావు.**

**-28న విచారణకు హాజరు కావాలని ఫిర్యాదిదారు వెంకట గంగరాజుకు నోటీసులు**

**కడప సిటీ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్ఆర్టీఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.వెంకట గంగరాజు లోకాయుక్తకు చేసిన ఫిర్యాదు మేరకు లోకాయుక్త స్పందించింది. ఆ మేరకు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు నోటీసులు జారీ చేసింది. దీంతో డిఇఓపై అవినీతి ఆరోపణలను విచారణ చేపట్టాలంటూ ఏపీఆర్ఐఐ రాష్ట్ర సెక్రటరీ ఆర్.నరసింహారావును విచారణాధికారిగా నియమించారు. ఈనెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు గుంటూరు నగరం నందలి కొరిటేపాడు లోని తమ కార్యాలయం నందు తగిన సాక్ష్యాధారాలతో హాజరు కావలసిందిగా ఫిర్యాదుదారు ఎన్.వెంకట గంగరాజుకు నోటీసులు జారీ చేశారు.కడప జిల్లా విద్యాశాఖాధికారి వై.రాఘవరెడ్డి గత జూన్ మాసంలో జరిగిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులలో నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడ్డారని గతంలో ఉపాధ్యాయ సంఘాలు, పలు విద్యార్థి సంఘాలు తీవ్ర ఆరోపణలు చేశాయి. ఆ మేరకు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా చేశారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో అధికారులకు చేసిన ఫిర్యాదు పై రీజనల్ జాయింట్ డైరెక్టర్ (పాఠశాల విద్య) ఎం.వెంకటకృష్ణారెడ్డి విచారణ చేపట్టినా, రాజకీయ ఒత్తిడుల కారణంగా అధికారులకు నివేదిక సమర్పించలేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతోపాటు జిల్లాలోని ఉపాధ్యాయులను ఇష్టారాజ్యంగా దూషించడం, అసభ్యంగా మాట్లాడటం వంటి ఘటనపై వీడియోలు వైరల్ కావడంతో పాటు, పలు పత్రికలలో కథనాలు కూడా వచ్చాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో పాటు, రాష్ట్ర గవర్నర్ కు సైతం ఫిర్యాదు చేశారు.

డిఈఓ కు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఫిర్యాదులపై అధికారులు స్పందించలేదనే బలమైన ఆరోపణలు ఉన్నాయి. దీంతో సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.వెంకట గంగరాజు డీఈఓపై ఉన్న అవినీతి ఆరోపణల గురించి కర్నూల్ లోని లోకాయుక్తకు సెప్టెంబర్ 20వ తేదీ 25 అంశాలపై సాక్ష్యాధారాలతో సహ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన లోకాయుక్త కేసు నంబర్ 1797/2023/ B1గా కేసు నమోదు చేసింది. అనంతరం ఫిర్యాదు పై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కు నోటీసులు జారీ చేసింది.

## అదుపు తప్పిన రెవిన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తా : ఎమ్మెల్యే మేడా



**సిద్దవటం మేజర్ న్యూస్:**సిద్దవటం మండలంలో రెవిన్యూ వ్యవస్థ పూర్తిగా అదుపు తప్పిందని త్వరలో ప్రక్షాళన చేస్తానని మండల సర్వసభ్య సమావేశంలో రాజంపేట ఎంఎల్ఏ మేడా వెంకట మల్లికార్జున రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన సిద్దవటంలో రీ మాడలింగ్ చేసిన మండల పరిషత్ సభాభవనాన్ని ఎంఎల్ఏ ప్రారంభించారు. సిద్దవటం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వెంకటమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ తాను గ్రామాల్లో పర్యటించినపుడు ఒక్క వీఆర్వో కూడా హాజరవడం లేదని తహసీల్దార్ లక్ష్మీదేవి కి సూచించారు. కొందరు వీఆర్వోలు బిజినెస్ చేసుకుంటున్నారని అందువల్లే గ్రామాల్లో భూ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. పనిచేయని వీఆర్వోలను విలేఖరులు, ప్రజా ప్రతినిధులు నిలదీయాలని ఆయన పిలుపు నిచ్చారు. వారిపై ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి చర్యలకు సిఫార్సు చేస్తామన్నారు. మండలంలో అక్కడక్కడ చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని త్వరలోనే వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రజా సమస్యలను సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి శ్రీకాంత్ రెడ్డి, సింగిల్విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ దీపం లక్ష్మీ దేవి, మండల ఉపాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మేరువ మల్లేశ్వరి, మండల కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, తహసీల్దార్ లక్ష్మీ దేవి, ఎంపీడీఓ జవహర్ బాబు, ఈఓపీఆర్డీ పులిరామ్ సింగ్, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు పాల్గొన్నారు.

## రాష్టానికి జగనన్నే ఎంతో అవసరం : కన్వీనర్, జెడ్పీటీసీ,ఎంపీపీ



**వేముల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్నే రావాలి అని ఆయన అవసరం ఎంతో ఉంది అని వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పేర్కొన్నారు.వేముల మండలం లోని స్థానిక భూమయ్య గారి పల్లి లో ఉన్నటువంటి మీది పెంట్ల సచివాలయం ప్రాంగణం వద్ద గురువారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం ను వేముల మండలం ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి అధ్వర్యంలో ఈ కార్యక్రమం ను నిర్వహించారు, ఈ కార్యక్రమం కి వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం,అలాగే మన వేముల మండలం మరింత అభివద్ధి చెందాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. మీది పెంట్ల గ్రామ సచివాలయ పరిధిలో నగదు బదిలీ ద్వారా రూ. 24కోట్ల అన్ని రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ముందుగా సంక్షేమ పథకాల హోర్డింగ్‌ను వారు ఆవిష్కరించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వలంటీర్లు ప్రభుత్వ లబ్ధిని వివరించాలని సూచించారు. అలాగే గ్రామ సచివాలయం కి చెందిన 3 మంది వాలంటర్లకు వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి బయోమెట్రిక్ డివైస్ ను జెడ్పీటీసీ సొంత డబ్బులతో అందజేశారు. అనంతరం భూమయ్య గారి పల్లి గ్రామం లో మా నమ్మకం నువ్వే జగన్ జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం వలంటీర్లకు వారికి సంబంధించిన కుటుంబాల వివరాలతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మరక మల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఒబులరెడ్డి శ్రీ రామి రెడ్డి,సర్పంచ్ వెంకట కృష్ణ ,మాజీ సొసైటీ అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వేమయ్య,మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలి

**-కడప నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి**

**కడప జిల్లా.. మేజర్ న్యూస్:**బాబు షురిటి భవిష్యత్‌కు గ్యారంటీ డివిజన్లో వరద కాలనీ లో ఇంటి ఇంటికి తిరిగి పథకాలను వివరించిన టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని అన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం 30 ఏళ్లు ఎన్నికి వెళ్ళింది.కడప ఎమ్మెల్యేకు దాచుకోవడం, పంచుకోవడం తప్ప అభివృధి పై ధ్యాస లేదన్నారు.వైసిపి వారు ఎన్ని యాత్రలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్రనికి నారా చంద్రబాబు నాయుడు అవసరం ఉంది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగు పడ్తుందన్నారు. 3వ డివిజన్ స్థానికులు రామకృష్ణ, శ్రీను, సుబ్బయ్య, భాస్కర్, జిలానీ బాషా,శివ రెడ్డి,సుబ్బారాయుడు ,పవిత్ర ,వర ప్రసాద్,సురేష్,రవి,కృష్ణ రెడ్డి,మోహన్ రెడ్డి, రెడ్డయ్య యాదవ్ అబజార్,ప్రసాద్, కార్యకర్తలు, పాల్గొన్నారు.





# సంక్షేమం కొనసాగాలంటే జగనే రావాలి

– యువనేత నరేన్ రామంజుల రెడ్డి

**చెన్నూరు మేజర్‌న్యూస్:** కులం,మతం,పార్టీ బేధాలేకుండా పారదర్శకంగా సంక్షేమం పథకాలు అందాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి మాత్రమే రావాలని సికే దీన్నే జడ్పిటిసి నరేన్ రామంజుల రెడ్డి అన్నారు.మండలంలోని బయనపల్లి సచివాలయం పరిధిలో గ్రామ సర్పంచ్ తుంగా చంద్రా యాదవ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరేన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు సర్పంచ్,స్థానిక నాయకులు బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. మొదటగా నరేన్ రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవి ష్కరించారు.సభ స్థలి వరకు ర్యాలీగా వెళ్లారు.ఈ సందర్భంగా యువనేత నరేన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలు గున్నరేళ్ల ఏళ్లలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేసిన ఏకైక వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు.గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు హయాంలో తనవారికి, టీడీపీ కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు అమలు చేశారని కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వంలో తనకు ఓటు వేయని వారికి కూడా అర్హులైతే చాలు సంక్షేమ పథకాలు అందించారన్నారు.కాబట్టి ప్రజలు వ్యత్యా సం గమనించాలని సూచించారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మేలు జరిగితేనే వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించాలని కోరారు.అనం తరం బయనపల్లి పంచాయతీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నుంచి 2023 వరకూ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు జగనన్న సంక్షేమ పథకాల ద్వారా 31 కోట్ల రూపాయల లబ్ధి పొందిన వివరాల డిజిటల్ బోర్డున ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంగా చంద్రా యాదవ్,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,రాష్ట్ర నాయకులు ఆర్ వి ఎస్ ఆర్,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, యువనేత దిలీప్ రెడ్డి,ఎంపీటీసీ రఘురామి రెడ్డి,నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,యువనేత పీసీ కేశవ రెడ్డి, నిరంజన్‌రెడ్డి,చంద్రారెడ్డి,కళ్యాణ్,పిచ్చయ్య, కిషోర్, చంద్ర,అధికారులుఈఓపిఆర్డీ సురేష్ బాబు, ఏపియంగంగాధర్,సచివాలయ సిబ్బంది ,గృహ సారథులు,వాలంటీర్లువైసీపీకార్యకర్తలు పాల్గొన్నారు.





## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు చిట్వేలి విద్యార్థిని ఎంపిక

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంచిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సామా సౌందర్య జాతీయ స్థాయి కబడ్డీ అండర్14 బాలికల పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులుపి పురుషోత్తం రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 నుండి 20 వరకు చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన అండర్ 14 బాలికల అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో రాష్ట్ర జట్టుకు సౌందర్య ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. వచ్చేనెల రాజంపేటలో జరగబోయే అండర్ 14 జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో సౌందర్య రాష్ట్రం తరఫున పాల్గొంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుహాసిని, ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సౌందర్యాను అభినందించారు.



# ప్రజా సేవకుడు సాయినాథ్ శర్మతో కలిసి నడుస్తాం

వి ఎన్ పల్లె మండలం అడవిచెర్లోపల్లి సర్పంచ్ చిన్న నారాయణరెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గం ప్రజానాయకుడు నిరుపేదల సేవకుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ తో కలిసి తాము నడుస్తామని ఆయన నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని వీరపనాయుని పల్లె మండలం అడవిచే ర్లపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కమ లాపురం పట్టణంలోని సాయినాథ్ శర్మ స్వగృహంలో గురువారం ఉదయం సర్పంచ్ నారా యణరెడ్డి ఆయన అనుచరులు సాయినాథ శర్మను కలిసి ఆయనకు శాలువాదప్పి మద్దతు ప్రకటిం చారు. ప్రజలకు నిస్వార్ధంగాసేవ చేయాలనే సాయినాథ్ శర్మ భావాలు మాకు నచ్చడంతో మేముఆయనతో నడవడానికిసిద్ధపడి వచ్చా మన్నా రు కష్టమైనా నష్టమైనా ఆయన శ్రమతోనే తాము రాజకీయ పయనం చేస్తామన్నారు. సర్పంచ్ నారాయణరెడ్డి తో పాటు అడవి చేర్లోపల్లె నాయకులు రామకృష్ణ, యాదవ సంఘ నాయ కుడు రవి రమణ తదితరులు సాయినాథ శర్మను కలిశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లా డుతూ వీరపనాయన పల్లె మండలంలో సాయి నాథ్ శర్మ మద్దతు ప్రజాభిమానం సంపాదిం చడానికి తమ వంతు కృషి శాయశక్తుల చేస్తామ న్నారు. కాగా తెలుగుదేశం పార్టీ మద్దతుదారుడిగా నియోజకవర్గ ఇన్చార్జ్ పుత్తా నరసింహారెడ్డి అనుచరుడుగా ఉన్న నారాయణరెడ్డిసాయినాథ్‌శర్మకు మద్దతు ప్రకటించడం సర్వత్ర వీరప్ప నాయన పల్లె మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# వైఎస్సార్సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ఉప సర్పంచ్ తోట శివసాయి

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఉప సర్పంచ్ తోటశివ సాయి పేర్కొన్నారు . గురువారం పట్టణంలోని సచివాలయం – 3లో ఆంధ్రప్రదేశ్ కు జగనేఎందుకుకావాలంటే కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఉప సర్పంచ్ తోట శివ సాయి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రానికి సీఎం జగన్ అవసరమని అన్ని వర్గాలప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధితో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికలు దగ్గరికి వస్తున్న తరుణంలో జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలన్న అంశంపైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు ఈ నాలుగన్నరేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చెప్పేందుకు ప్రజల దగ్గరికి వెళ్ళడానికి సిద్ధపడుతున్న కార్యక్రమమన్నారు.2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో చెప్పిన హామీలన్నింటిలో ఏమేమి నెరవేర్చాము, ఏ ఇంటికి ఏయే సంక్షేమ పథకాలు అందాయి అని ధైర్యంగా ప్రతి గడపకువెల్లుచున్నామన్నారు. ప్రభు త్వం నవరత్నాల పథకం కింద అమ్మవడి, విద్యా దీవెన, వసతి దీవెన,వైఎస్సార్ ఆసరా, చేదోడు, వాహనమిత్ర, పింఛన్లు, నాడు నేడు, గడపగడప మన ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయలు లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్దిని చేకూర్చినందునే వై నాట్ 175 అంటున్నామన్నారు. జగన్ పాలనలోనూ, టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఆంధ్ర ప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంతో ప్రజలముందుకు వెళ్ళుచున్నామన్నారు. ఈ సచివాలయ పరిధిలో 1755 ఇళ్లకు గాను 31 కోట్ల రూపాయలుప్రభుత్వంద్వారా లబ్ది చేకూరిందన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును , ఎంపీ మిదున్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించుకుని మళ్ళీ జగనన్నను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు , సర్పంచ్ శివయ్య , పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ , ముజీబ్ , గునిశెట్టి రమేష్ , సుబ్రహ్మణ్యం , సుబ్బయ్య , బండారు మల్లిఖార్జున , ఈవో పిఆర్డీ నాగార్జున , మహేష్ రెడ్డి , కొప్పుల శంకరయ్య , కరీముల్లా , మండల శివయ్య , తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గురుకుల పాఠశాలలో పి వి రాఘవరెడ్డి సౌజన్యంతో విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా 2022–23కు చెందిన సీనియర్ ఇంటర్ మునిచరణ్ రూ. 1000, రాఘవేంద్ర నాయక్ రూ. 1000, జూనియర్ ఇంటర్ మురళీకృష్ణ రూ.500, మురగేష్ రూ.500, 10వ తరగతి భరత్ కుమార్ రూ.500, హర్షవర్దన్ రూ.500, ప్రోత్సాహకనగదు బహుమతులందించారు.ఈ కార్యక్రమంలో దాత పి వి రాఘవరెడ్డి,ప్రిన్సిపాల్‌కోటేశ్వరరావు,వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవరావు, మానవత సంస్థసభ్యులుయన్.క్రిష్ణారెడ్డి,జిరామచంద్రా రెడ్డి, యల్ ప్రసాద్, పాల్గొన్నారు.

# టీడీపీ బెస్త సాధికార కమిటీ సభ్యులుగా రాము,సాయి



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆదేశాలు, టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులుఅర్.శ్రీనివాసులరెడ్డి,కడపనియోజకవర్గ ఇంఛార్జి మాధవిరెడ్డిల సూచన మేరకుటీడీపీ జిల్లా బెస్త సాధికార కమిటీ సభ్యులుగా కడప నుంచి వర్దిబోయిన రాము, పోలి సాయిక్రిష్ణలను నియ మించినట్లు...టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కడప నియోజకవర్గ ఇంఛార్జి మాధవిరెడ్డి నివాసంలో రాము,సాయిలకు నియామక పత్రాన్ని అందజేశారు.రాము,సాయి లు మాట్లాడుతూ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇంఛార్జి మాధవిరెడ్డి,బెస్తసాధికారకమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ లుమాపై నమ్మకం ఉంచి పై పదవులు కేటాయించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామనిపార్టీఆదేశాలమేరకు,కడపలోనిబెస్తకుల సమస్యలపై పోరాటం చేస్తూ...అన్నిగ్రామాలుతిరిగిపార్టీ ప్రతిష్టత కోసం కృషి చేస్తామని తెలిపారు...

# వేంపల్లె ఎంఇఓగా జాఫర్ సాదీక్

– ఎస్టీయూఏపీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వేంపల్లె మండల ఎంఇఓ–1 గా జాఫర్ సాదీక్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం స్థానిక ఎంఇఓ కార్యాలయంలో ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రనేతలు ఎన్. సంగమేశ్వరరెడ్డి, ఎస్.ధర్మారెడ్డి, లక్ష్మినరసింహ, ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందనలు తెలియజేశారు. ఇక్కడ ఎంఇఓగా విధులు నిర్వహించిన బండివీరారెడ్డి అనారోగ్య కారణాలతో సెలవు ప్రకటించడంతో ఆ పోస్టుపై వీరపునాయునిపల్లె ఎంఇఓగా పనిచేస్తున్న జాఫర్ సాదీక్ ను విద్యాశాఖ ఉన్నతాధికారులు వేంపల్లె మండల ఎంఇఓ–1 గా నియమించారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ–2 స్టాలిన్ ఐజాక్, సిబ్బంది పాల్గొన్నారు.



ఎంఇఓ జాఫర్ సాదీక్‌ను సత్కరిస్తున్న ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం

### జాతీయ స్థాయిలో రాజకీయాలు చేసిన

# బత్యాలని మాట్లాడే స్థాయి మీకు మీ నాయకులకు లేదు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు వైసీపీ నేత మండల పార్టీ అధ్యక్షుడుబొల్లినేని రామ్మోహన్ నాయుడు, జడ్పిటిసి భర్త దాసరి పెంచలయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి సోదరుడు మర్రి కళ్యాణ మరియు పలువురు వైసీపీ నేతలు కలిసి పెట్టిన ప్రెస్ మీట్ కు గురువారం నాడు రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నేతలు మండల పార్టీ అధ్యక్షుడుగన్నేసుబ్బనరసయ్య నాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జీ నాగినేని నాగేశ్వర్ నాయుడు, మాజీ సర్పంచ్ పత్తిపాటి రవి, టిడిపి సీనియర్ నాయకులు నాగయ్య నాయుడు, మిట్టమీదపల్లి ఎంపీటీసీ తనయుడు తనయుడు గొంటు సురేష్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ఎస్సీ సెల్ రాష్ట్రఆర్గనైజింగ్‌సెక్రెటరీ మందా శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రేవూరి నరసింహ, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు జడ శివకుమార్ ఘాటుగా కౌంటర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపలువురుటీడీపీ నాయకులు, కార్య కర్తలు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా పవర్ ప్రేమ్ చంద్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బీజేవైఎం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా మదనపల్లె పట్టణానికి చెందిన పవర్ ప్రేమ చంద్ నియమితులయ్యారు. గురువారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వినోద్ యాదవ్ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రేమ చంద్ మాట్లాడుతూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టవంశీ,జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేశ్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ్ చంద్ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంద న్నారు. ఆయన ప్రజా శ్రేయస్సు కోసం మాట్లాడుతూ నిరంతరం పరితపిస్తున్నారని ఆయన కొనియా డారు. తనకు ఈ అవకాశం కల్పించి నందుకు పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,సీనియర్ నాయకులు బర్నేపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఓటేసే ముందు జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని ఆప్కాబ్ పర్సన్ ఇంచార్జ్ మల్లెలఝాన్సీరాజారాం రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం గురువారం పొద్దుటూరు మండలం కొత్తపల్లె సచి వాలయం 2 జరిగిన కార్యక్ర మంలో మన ప్రియతమ శాసన సభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆదేశానుశారం అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజలతో జగనన్న ప్రభుత్వా ము ఇచ్చిన పథకాల గురించి వివరించారు. అనంతరం కొత్తపల్లి సచివా లయం 2 మూడు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు ఎస్ శేఖర్‌యాదవ్ ప్రొద్దుటూరు మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, జేసిఎస్‌కన్వీనర్‌ఓబయాదవ్,ఎంపీటీసీ సునీత, ఎంపీటీసీ భాషా, కన్వీనర్లు లక్ష్మీనారాయణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, డేవిడ్‌వైఎస్‌ఆర్సిపిఅభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జే వీణ మాధురికి అరుదైన గౌరవం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎకనామిక్స్ పిజిటి జే వీణ మాధురికి అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల అనంతపురంలో 6 రోజులపాటు నూతనంగా నియమించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేస్తున్న పిజిటి ఉపాధ్యాయులకు ఎకనామిక్స్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగాఎకనామిక్స్ లో ప్రతిభను కనపరిచి వీణా మాధురి రాష్ట్రస్థాయిలో కడప జిల్లా కీర్తిని చాటి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మధుసూధన్ రావు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో పలువురు వీణ మాధురిని ఘనంగా సత్కరించడం జరిగింది . గతంలో వీణ మాధురి కడప వై వి యూనివర్సిటీ లోఎంఎ ఎకనామిక్స్ గోల్డ్ మెడల్ సాధించిన ఘనత కూడా ఉందని, పొరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివేటపుడు "ఉమెన్ పార్లమెంట్" గురించి అపుడు కూడా రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి అప్పటి విద్యా శాఖ మంత్రి ద్వారా పొంది ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను రాష్ట్ర స్థాయిలోపేరునిలబెట్టింది నిర్వాహకులు తెలిపారు. తనకు జరిగిన గొప్ప సత్కారం నేనెప్పుడూ ఊహించలేనిదని అది దేవుని దయవల్ల పొందానని, బాధ్యత పెరిగిందని తెలిపారు .నిర్వహకులకు నా తోటి ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గంగమ్మ విగ్రహా ప్రతిష్ట వార్షికోత్సవానికి హాజరైన పంతగాని

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని కొత్త కోడూరులో గంగమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ఠ 3 వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగానినరసింహప్రసాద్‌గంగమ్మదేవాలయానికివెళ్లి అమ్మవారి ఆశీర్వాదాలుతీసుకున్నారు. అక్కడికివచ్చినతెలుగుదేశం పార్టీ నాయకులతో, ప్రజలతో వారిసమస్యలగురించిఅడిగితెలుసుకున్నారు. ప్రజాసమస్యలపరిష్కారం కొరకు తనవంతుసహకారంఎల్లప్పుడూప్రజలకుఅందిస్తానని ఆయన తెలియజేశారు.



# ప్రసన్న వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు పట్టణంలో గురువారం ఉదయం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ధర్మకర్త,బండాఆత్మకూరు సుదర్శన్ శర్మ ఆహ్వానం మేరకు స్వర్ణ కిరీట ధారణ, శ్రీ సుదర్శన శాంతి హోమం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్లశ్రీనివాసులుప్రత్యేకపూజలునిర్వహించారు. వైసీపీ సీనియర్ నాయకులుకొల్లంగంగిరెడ్డి,ఉపసర్పంచ్‌తోటశివసాయి,సర్పంచ్‌లు బుడిగి శివయ్య, హరికృష్ణ రెడ్డి,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,గండా ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రలో సభ ప్రాంగణమునకు మీడియా సైతం కొంతమందికే



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు చేసిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు తెలిపేలా సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రతి జిల్లాలో నిర్వహించాలని పార్టీ ఆదేశాల మేరకు, కడప జిల్లాలో కడప పట్టణంలోనిరవీంద్రనగర్ నుంచి గురువారం మొదలు పెట్టారు, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న మీడియాకు ఎక్కడైనా గౌరవం ఇవ్వడం సహజం, జగనన్న విలేకరులకు మంచి చేస్తాము అనడం, విలేకరులకు స్థలాలు ఇవ్వడానికి కూడా ఏర్పాటు చేయడం విలేకరులపై వారికున్న గౌరవం, ప్రభుత్వం విలేకరులపై మంచిగా ఉన్న కొంతమంది అధికారులు మీడియా అంటే తెలియనట్టు ప్రవర్తించడం దారుణం, సామాజిక సారాధిక యాత్ర సభ ప్రాంగణమునకు వచ్చిన మీడియా మిత్రులకు కొంతమందిని మాత్రమే లోపలికి అలో చేయడం కొంతమందిని మేము విలేకరులము అని చెప్పిన కూడాసభా ప్రాంగణమునకు రానివ్వకపోవడం గమనించిన ప్రజలు మీడియా కూడా ఇక్కడ ఏమాత్రం విలువలేదు ఇక ప్రజలకు ఏముంటాది అని వాపోయారు, అలా ఉన్నప్పుడు నచ్చినవారికి పాసులు ఇచ్చుకోవాలి అని చెప్పు కొచ్చిన ప్రజలు, ప్రభుత్వం ఆదేశిస్తే పని చేయాల్సిన బాధ్యత అధికారులది, అధికారులే గుర్తుపట్టలేని పరిస్థితుల్లో ఉంటే, ప్రజలకు అధికారుల నుంచి ఏమాత్రం పని జరుగుతాదో అనే ఆలోచనలో ఉండిపోయారు, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న మీడియాకు గౌరవం దక్కేల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు ఒకరికి ఒకరు చెప్పుకొచ్చారు, లేదంటే ప్రజల గురించి పట్టించుకునేనాయకులుఎవరుఉన్నారు అంటూ ప్రజలలో పెరిగే అవకాశాలు ఉన్నాయనివాపోయారు,ప్రత్యేకగౌరవంమీడియాకు ఇచ్చి సభా ప్రాంగణముకు గౌరవంగా పిలుచుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులు ఇలాంటి వాటిపై ఆలోచన చేయాలని ఒకరికి ఒకరు ప్రజలు చెప్పుకొచ్చారు..

# బిజెపి రాజంపేట పార్లమెంట్ జిల్లా కార్యదర్శిగా తోట శ్రీనివాస్ ధీరజ్ నియామకం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా ప్రముఖ న్యాయవాది తోట శ్రీనివాస్ ధీరజ్ నియమితులయ్యారు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సాయి లోకేష్ నియామక నియామక ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా గురువారం బిజెపి జిల్లా కార్యదర్శి ధీరజ్ మాట్లాడుతూ తనకు భారతీయ జనతా పార్టీ అంటే ఎంతో అభిమానం అని మోడీ ఆశయాలు స్ఫూర్తిగా కమలంలో చేరానని తనకు కార్యదర్శిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు లైక్ సాయి లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు తన శక్తి వంచన లేకుండా బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రజల్లోకి మరింతగా పార్టీ చొచ్చుక పోయే విధంగా ప్రణాలిక బద్ధంగా పనిచేస్తానని ఈ సందర్భంగా తోటా శ్రీనివాస్ వెల్లడించారు.

# భాజాపా పులివెందుల అసెంబ్లీ కన్వీనర్‌గా మహేశ్వర్ రెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పులివెందులఅసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్‌గా తేరా మహేశ్వర రెడ్డిని రాష్ట్ర భాజపా అధ్యక్షులు పురందేశ్వరి నియమించారు, పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలోని లింగాల గ్రామానికి చెందిన తేరా మహేశ్వరరెడ్డి గతంలో లింగాల మండల పార్టీ అధ్యక్షులుగా, కడప జిల్లా కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా, పనిచేశారు అలాగే లింగాల పులివెందులలో పాత్రికేయునిగా పనిచేశారు పులివెందుల నియోజక వర్గం కన్వీనర్‌గా తేరా మహేశ్వర్ రెడ్డిని నియామకానికి సహకరించిన కడప జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి కి మరియు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పురందేశ్వరికి ధన్యవాదములు తెలిపారు.

# బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అంటే వైసీపీ నాయకుల వెన్నులో వణుకు

### టిడిపి ప్రచారాన్ని చూసి ఓర్వలేకపోతున్న వైసీపీ నాయకులు - టిడిపి ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి





**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంటే వైసీపీ నాయకుల వెన్నులో వణుకు పుడుతుందని , తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమాన్ని చూసి వైసిపి నాయకులు ఓర్వలేకపోతున్నారని అప్పుడే భయం పట్టుకుందని మాజీ శాసనసభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు . గురువారం ఉదయము రాయచోటి నియోజకవర్గ పరిధిలోని చిన్నమండెం మండలం పడమటి కోన గ్రామంలో బూత్ నెంబర్ 223,224 లలో ఏర్పాటు చేసిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ప్రారంభించి తదనంతరం ప్రజా వేదిక ఏర్పాటు చేసి ప్రజలతో గ్రామంలో నెలకొన్న సమస్యల మీద ఆరా తీశారు గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి పనులు మాత్రమే కనపడుతున్నాయని ఈ అరాచక వైసిపి ప్రభుత్వం ఎక్కడా కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు చంద్రబాబు గొప్ప మనసుతో గ్రామస్థాయిలో వీధి వీధికి ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేయించారని కనీసము పాడైపోయిన ఎల్ఈడి బల్బును కూడా రిపేరు చేయించే స్థితిలో ఈ వైసీపీ ప్రభుత్వం లేదని ఆరోపించారు ఈ విషయాలన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు రాబోయే కాలంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి గ్రామాల్లో తిరుగుతారని విమర్శించారు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలిసి ఏర్పాటుచేసిన మేనిఫెస్టో ప్రజల్లోకి దూసుకెళుతుందని ఇటువంటి ఉన్నత పథకాలు అమలు చేయడంలో చంద్రబాబు కు తప్ప మరెవ్వరికీ సాధ్యం కాదని ఆయన అన్నారు తదనంతరం ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు వాటి గురించి ఇంటింటికి వివరిస్తూ ఈ కార్యక్రమంలో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి నరసింహారెడ్డి , యూనిటీ ఇన్చార్జ్ భాషిత్,వెంకటరమనాయుడు,రామకృష్ణ నాయుడు, రాయచోటి పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి ,రాయ చోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, సత్యా రెడ్డి, రెడ్డప్ప, హరిమర్నాథరెడ్డి, చేన్న కృష్ణారెడ్డి బొనమల రాజారెడ్డి, బోనమల చెన్న కృష్ణారెడ్డి , సురేందర్ రెడ్డి, మల్లయ్య, వెంకటాద్రి, మాసాపేట జావిద్, హర్షద్ అయూబ్ ,అక్రమ్, రామ్మూర్తి, సిరాజ్ అలీఖాన్, రవి సార్, నాగరాజు నాయుడు, దామోదర్ నాయుడు ,శివాంజి నాయుడు, వెంకటేష్ నాయుడు, హరి నాయుడు, రవీంద్ర నాయుడు, పేరం నాయుడు, భాస్కర్నాయుడు,చలపతినాయుడు,బాలు నాయుడు,రమేష్,వీరాంజనేయుడు,చంటి,అశోక్ ,రామ కృష్ణ నాయుడు, శివయ్య, ఆవుల వెంకటరమణ, ఇంజేటి వెంకటరమణ, మల్లూరు మర్రెడ్డి ,రెడ్డన్న ,అమానుల్లా, గోపాల్, యయాతి, రెడ్డప్ప, ఆదెన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అర్హులందరకీ సంక్షేమ పథకాలు అందాలి

### వైఎస్ఆర్సీపీ సిద్దవటం మండల ఇన్చార్జి మేడా మధుసూదన్ రెడ్డి



**సిద్దవటం మేజర్న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలని వైఎస్ఆర్సీపీ సిద్దవటం మండల ఇన్చార్జి మేడా మధుసూదన్ రెడ్డి అన్నారు. సిద్దవటం మండలంలోని మాధవరం-2 గ్రామ సచివాలయంలో గురువారం సాయంత్రం సర్పంచ్ జానకిరామయ్య అధ్యక్షతన వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ పథకాల అమలుబోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్య మంత్రి కావాలని అన్నారు. వాలంటీర్లు, గృహసారథులు, జెసీఎస్ కన్వీనర్లు, ప్రజా ప్రతి నిధులు ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, సంక్షేమ పథకాల అమలు తీరుపై అడిగి తెలుసుకోవాలన్నారు. అర్హులై ఉండి పథకాలు అందకుంటే వెంటనే వాలంటీర్ల ద్వారా సచివాలయంలో నమోదు చేయించాలని ఆయన సూచించారు. వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరిరెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి,కె.వి. సుబ్బయ్య,గాలిఓబులయ్య,ఆలంక్రిష్ణచైతన్య,పార్టీనాయ కులు, నరసిం హారెడ్డి, ఎం.వి.సుబ్బారెడ్డి,శివారెడ్డి,లక్ష్మిరెడ్డి,ఓబులనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** జిల్లా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలోని టీబీ యూనిట్ సెంటర్లో పవర్ గ్రిడ్ సహకారంతో టీబీ వ్యాధిగ్రస్థులకు మెడికల్ సూపరిండెంట్ డా. ఆనంద్ బాబు, డా. నజీర్ ను పౌష్టికాహార కిట్లను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ప్రాధమిక దశలోనే టీబీని గుర్తించి చికిత్స పొంది మంచి పౌష్టికాహారం తీసుకుంటే టీబీ వ్యాధిని నిర్మూలించవచ్చని అన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి హిమబిందు మాట్లాడుతూ ప్రతి పక్ష జనాభాకు 217టీబీ కేసులు నమోదవుతున్నాయని, 2025 నాటికి క్షయ వ్యాధిని నిర్మూలించాలని తెలిపారు. టీబీ ముక్త భారత్ అభియాన్లో భాగంగా పవర్ గ్రిడ్ ప్రొద్దుటూరు సీఏఓ సీహెచ్ వెంకన్న 352మందికి పౌష్టికాహారం కిట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ బి. రాజారత్నం, ఎస్టీఎస్ షేకుస్సేన్బాష, గురుప్రసాద్, సిద్ధారెడ్డి, చంద్ర, ఫౌజియ తదితరులు పాల్గొన్నారు.

# మన రాష్టానికి మరోసారి సీఎం జగన్ కావాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ శివమ్మ



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని జమ్మలమడుగు నగర పంచాయతీ చైర్పర్సన్ వేల్పుల శివమ్మ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆదేశాలమేరకు జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని పెద్ద పోస్టఆఫీస్ వద్ద ఉన్న 15,16 వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాశివమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గత నాలుగున్నరలుగా పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొని యాడారు, ప్రభుత్వ స్కూల్స్ నాడు నేడు కింద మొత్తం స్కూల్స్ ను ఆధునికరించడం జరిగిందని అంతే కాకుండా సంక్షేమ పథకాల రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలో నగదుద్యమా చేస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తు న్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు తీరు చాలా బాగుందని ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన బుక్ లెట్ ను ప్రజలకు అందజేశారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. 15,16 వార్డులకు సంబంధించి మొత్తం డిబిటి నాన్ డిబిటి కింద మొత్తం 32.95 కోట్ల రూపాయలు ప్రజల అకౌంట్లో డబ్బులు వేయడం జరిగిందన్నారు. చైర్పర్సన్ వేల్పులశివమ్మ, వైస్ చైర్మన్సింగరయ్య,బీసీ నాయ కులుబడిగించాల చంద్రమౌళి, వేణు యాదవ్,సచి వాలయకన్వీ నం ‾మురళితానీషా వలి, సుబ్బారావు, బ్రహ్మానందరెడ్డి, రవి,యూత్నాయకులు ఆకుల బాబా, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.



# ఈనెల 27 నుంచి కుల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**రామాపురం మేజర్న్యూస్ :** ఈనెల 27 నుంచి గ్రామాల్లో జరుగు కుల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో హైదరాలి కోరారు. సచివాలయం సిబ్బందిఇంటింటికి వెళ్లి నమోదు చేసుకోవాలని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో కుల గణన అధికారి తహశీల్దార్ పర్యవేక్షులుగా పంచాయతీ కార్యదర్శిలు ఉంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బీసీ అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేద్దాం

**ములకలచెరువు,మేజర్న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో గురువారం టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు నమ్మక ద్రోహం చేసిన వైకాపాను గద్దె దించాలని మదనపల్లెలోని ఎన్వీఆర్ కల్యాణ మండపంలో శుక్రవారం(నేడు) జరిగే బీసీ విభాగం అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదంచేయాలన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీ సామాజిక వర్గ ప్రజలపై అన్యాయాలు,దాడులపై రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చిస్తామన్నారు. టీడీపీ అధిష్ఠానం ఆదేశాలమేరకు నిర్వహిస్తున్న సమావేశానికి బీసీ సోదరులందరూ తప్పక హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కెవి రమణ, బషీర్, సోముసేఖర్, నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు చెన్నకృష్ణ, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘంఅధ్యక్షుడుకేశవులు,కెవిరమణ,శామీర్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ సిద్ద

# క్షయ వ్యాధి నివారణ మనందరి బాధ్యత

### - ఆర్ఎంఓ డాక్టర్ ముక్తియార్



**పులివెందుల మేజర్ న్యూస్ :** జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా ప్రధానమంత్రి ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో పవర్ గ్రిడ్ సంస్థ చీఫ్ మేనేజర్ వెంకన్న వారి సౌజన్యంతో పులివెందుల ప్రాంత క్షయ వ్యాధి గ్రస్తులకు గురువారం ప్రాంతీయ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారం పంపిణీ కార్యక్రమం ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ ముక్తియార్, డాక్టర్ నవీన్, డాక్టర్ ఉషారాణి,డాక్టర్ సుకన్య, క్షయ వ్యాధి సూపర్ వైజర్ నాగుల నాయక్, భాగ్య లక్ష్మి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా 150 మంది క్షయ వ్యాధిగ్రస్తులకుపౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూరెండు వారాలకు మించి దగ్గు రావడం, సాయంత్రం సమయంలో చలితో కూడిన జ్వరం వస్తుండటం, ఆకలి లేక పోవడం,అనుకోకుండా బరువు తగ్గడం,దగ్గు సమయంలో ఛాతి లో నొప్పి రావడంలాంటి లక్షణాలు ఉన్నట్లు అయితే వెంటనే దగ్గరలోనిప్రభుత్వఆసుపత్రిలోని వైద్యులను సంప్రదిం చాలని, వైద్యులు పరీక్షలు చేసి అనంతరం క్షయగా గుర్తించినట్లు అయితే ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి లోను ఉచితంగా మందులు ఇస్తారు అని కావున పై లక్షణాలు ఉన్నవారు ఎవరైనా గాని నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సంప్రదించి క్షయ వ్యాధి అరికట్టడానికి ప్రతిఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో క్షయ వ్యాధి సిబ్బంది ఓబులేసు, రాధాదేవి,కుమార్,ఐసీటీసీకౌన్సిలర్వెంకట సుబ్బయ్య, ఎస్టిఐ కౌన్సిలర్ బాదల్ వల్లి పాల్గొన్నారు

# మళ్లీ జగనన్న సీఎంగా రావాలి



**రాజుపాళెం మేజర్‌న్యూస్:** వచ్చేఎన్నికల్లోముఖ్య మంత్రి గా జగనన్ననే చూడా లని పొద్దుటూరు అసెంబ్లీకి ఎమ్మెల్యే గా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని మండల వైసీపీకన్వీనర్ గుద్దేటి రాజా రాంరెడ్డి ఆకాం క్షించారు గురువారం రాజుపాళెం మండలం గాదెగూడూరు గ్రామం లో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్ర మాన్ని ఆ గ్రామ సర్పంచ్ పోలా వరలక్ష్మి మండల వైసీపీ నాయకుడు వెంకటరెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామం సెంటర్లో వైసిపి పార్టీ జెండాను రాజారాం రెడ్డి ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డిలు ఆవిష్కరిం చారు .అనంతరం గ్రామ సచివాలయం వద్ద జగనన్న ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగిన లబ్ధిని తెలిపే డిజిటల్ బోర్డును ఆవిష్కరిం చారు. గాదె గూడూరు గ్రామపంచాయతీ ప్రజలకు సున్నా వడ్డీ, రైతులకు ఇనుపుట్ సబ్సిడీ, పంటల బీమా, జగనన్న విద్య, వసతి దీవెన ,రైతు భరోసా, వైయస్సార్ పెన్షన్ కానుక, పక్కా గృహాలు, వైయస్సార్ చేయూత ,నాడు నేడు, ప్రభుత్వ భవనాలు, రోడ్లు తదితర వాటి ద్వారా రూ18,33,19,051 కోట్ల రూపా యలు లబ్ధి చేకూరింది అన్నారు ఇంత మేలు జరిగిందంటే తిరిగి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా రాచమల్ల శివప్రసాద్ రెడ్డిని శాసనసభ్యునిగా గెలిపించు కోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని రాజారాం రెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు ఎంపీడీవో వెంకట రెడ్డి మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి రోజుకు 10 లేదా 15 కుటుంబాలను సర్వే నిర్వహించాలన్నారు ప్రభుత్వం ద్వారా వారికి అందిన సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు జి రెడ్డి అంజని కుమారి సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి ఉప ఎంపీపీ సుబ్బరత్నమ్మ మండల వైసీపీ నాయకులు గౌతమ్ రెడ్డి శివశంకర్ రెడ్డి శ్రీనివాసులరెడ్డి కూలూరు సర్పంచ్ శ్రీధర్ టంగుటూరు జయరామ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# దేశానికే తలమానికంగా సచివాలయ వ్యవస్థ

పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభం - రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి







**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** దేశానికే తలమానికంగా సచివాలయ వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి తెలిపారు. సిద్ధవటం మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి, మండల వైసిపి ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డిలు గురువారం ప్రారంభించారు. పొన్నోలు గ్రామంలో నూతన బల్క్ మిల్క్ సెంటర్ భవనము, రైతు భరోసా కేంద్రాన్ని జ్యోతి గ్రామంలో నూతన సచివాలయ భవనం, విలేజ్ క్లినిక్ లను ప్రారంభోత్సవం చేసి వైసీపీ జెండాను ఆవిష్కరించారు. మండలకేంద్రమైన సిద్ధవటంలో నూతన సచివాలయ భవనమును ప్రారంభోత్సవం చేసి సంక్షేమ పథకాల డ్యాష్ బోర్డును, వైసీపీ జెండాను ఆవిష్కరించారు. అలాగే రీ మాడలింగ్ చేసిన మండల పరిషత్ సభా భవనమును, నూతన రైతు భరోసా కేంద్ర భవనమును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నారపు శ్రీనివాసులురెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ దీపం లక్ష్మీ దేవి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు సంజీవ రెడ్డి, ఎకుల రాజేశ్వరి రెడ్డి, మండల కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్‌నూర్,మండలయూత్‌కన్వినర్ వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ నాయకులు, మహబూబ్ బాషా, ఆలం గోపాలస్వామి,ఆలంచైతన్య,జ్యోతిసర్పంచ్ పి.సుబ్బమ్మ, పొన్నోలు సర్పంచ్ అంకాలయ్య, జెసిఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, జ్యోతి శివారెడ్డి, బండి మునిరెడ్డి, పి.రవి శేఖర్ రెడ్డి, జ్యోతి శివ కుమార్ రెడ్డి, జ్యోతి లక్ష్మీ రెడ్డి, బండి లక్ష్మి రెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, మాచునూరు సుబ్బారెడ్డి, మదగాని సుబ్బరాయుడు, బోవిల్ల శివశంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బొగ్గిడి శివరామిరెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, మండలంలో సర్పంచులు,ఎంపీటీసీలు,వైఎస్ఆర్సిపినాయకులు, కార్య కర్తలు, గ్రామ ప్రజలు, ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# పేదల ఆర్థిక అభివృద్ధి ముఖ్యమంత్రి లక్ష్యం

ముున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పేదల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలను రూపొందించి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి అమలుపరుస్తున్నారని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న సీయోనుపురం సచివాలయం నందు " ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమంలో మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా ఛైర్మెన్ డా.వరప్రసాద్,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి అతిథులుగా, జేసి యస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యం లో భారీ జనసందోహం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితా వాటి మొత్తం 27 కోట్ల రూపాయల కు సంబంధించిన బోర్డింగ్ ను , పార్టీ జెండాను మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఎగురవేశారు . ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ హఫీజ్,కడియాల లక్ష్మి నారాయణ,ఫైర్ రామకృష్ణ,జేసీయస్‌కన్వీనర్ చంద్రమౌళి,వార్డ్ కౌన్సిలర్ లు ఖాదర్ భాష, సిద్దయ్య,కోడిరమణ , డానియల్‌బాబు,రవి, మల్లికా ర్జున రెడ్డి, పార్టీ నాయకులు రసూల్,ఏర్వావెంకట్‌సుబ్బయ్య, ,బ్యాటరీ ప్రసాద్, సోమరామకృష్ణ రెడ్డి గంగిరెడ్డి,నాయుడు, రాజీవ్ రెడ్డి, గంగరాజు, గోపాల్ రెడ్డి,సంపత్, నగరి గుట్ట నాగరాజు,మహబూబ్ భాష, ఫకృద్దీన్, నాగ రాజు, రామమోహన్,కిరణ్, విష్ణు, లక్ష్మి నారాయణ, హర్ష, మహేష్,రమేష్,భరత్,విశ్వ,ప్రకాష్, సచివాల యం కన్వినర్‌లునవీన్‌కుమార్,చాంద్‌భాష, ఈశ్వ రయ్య, గృహసారథులుసచివాలయసిబ్బంది పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి శ్రీరామరక్ష



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల వైద్య అధికారిని పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా వర్షాకాలంలో మీ సమీప ప్రాంతాల్లో ఎక్కడా కూడా నీరు నిల్వ ఉండకుండా చేసుకోవాలని అలాగే మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా ఆమె కోరారు .ఏదైనా ఆహారం తీసుకునే ముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే వేడి చేసి చల్లార్చిన నీరు తాగాలని ఏదైనా ఆరోగ్యం నలతగా ఉన్నట్లు కనిపిస్తే వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని మీకు సమీప ప్రాంతాలలో ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు ఉంటారని అలాగే మీ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉన్నట్లు అయితే బ్లీచింగ్ పౌడర్ లాంటివి చల్లుకోవాలని ప్రోటీన్లు కూడినటువంటి ఆహారాన్ని తీసుకోవాలి కచ్చితంగా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రయత్నం చేయాలి ప్రభుత్వాలు అన్ని సమస్యలు పరిష్కరించ లేవు ప్రజల సహకారం కంపల్సరీ అవసరము ప్రతి ఒక్కరూ ఆకుకూరలు పాలు గుడ్లు లాంటివి తీసుకుంటే వారికి సరైన పోషకాలు లభ్యమవుతాయని ఆమె తెలియజేశారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు

రఘురామిరెడ్డి ,గంగుల నాని



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు లోని వివి స్వామి కళ్యాణ మండపం నందు జరిగిన వివాహ వేడుకల్లో మైదుకూరు శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని( బిజేంద్రారెడ్డి )హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామానికి చెందిన ఇరగంరెడ్డి వసుంధర దేవి, రమణారెడ్డిగా ఏకైక పుత్రుడు శ్రీనివాసులు రెడ్డి, నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ మండలం బత్తలూరు గ్రామానికి చెందిన బచ్చు సావిత్రి, బచ్చు పుల్లారెడ్డి కుమార్తెల వివాహానికి మైదుకూరు శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు, గంగుల నాని ( బ్రిజేంద్రారెడ్డి) హాజరై ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, ప్రొద్దుటూరు 5వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వి. మురళీధర్ రెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు సంఘన హరినాధ రెడ్డి, కోగటం వీరారెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి( చిన్న), గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి ,గోపిరెడ్డి శ్రీనివాసులురెడ్డి,ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, కానాల ఓబుల కొండారెడ్డి,పద్మనాభరెడ్డి,పలువురువైకాపానాయకులు, టిడిపి నాయకులు,బిజెపినాయకులుపాల్గొనినూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఈనెల 27 నుంచి డిసెంబర్ 3 వరకు భారత్ సంకల్పయాత్ర

**రామాపురం మేజర్‌న్యూస్ :** ఈనెల 27 నుంచి డిసెంబర్ 3 వరకు 13 గ్రామ పంచాయతీలలో వికాసిత్ భారత సంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హైదరవల్లి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోఆయనవిలేకరులతో మాట్లాడుతూ ఈ సంకల్ప యాత్ర గ్రామాల వారిగా ఇలా ఉన్నాయి. 27 నుంచి గువ్వలచెరువు. కసి రెడ్డి గారి పల్లి. 28న గోపగుడిపల్లి సరస్వతి పల్లి. 29న నల్లగుట్టపల్లి. సుద్దమల్ల. 30న కుమ్మరపల్లి బండపల్లి. డిసెంబర్ 1న చిట్లూరు. నీలకంఠరావుపేట. 2నకల్పనాయునిచెరువు. హసనాపురం. 3ననల్లగుట్టపల్లి గ్రామపంచాయతీలోఈకార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లుఎంపీడీవో తెలిపారు. యాత్రలో పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

# ఇరగం రెడ్డి వారి కల్యాణ వేడుకల్లో రెడ్యం దంపతులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం,చిన్న సింగనపల్లెగ్రామానికి చెందిన ఇరగంరెడ్డి వసుంధరా దేవి, ఇరగం రెడ్డి రమణారెడ్డి (డెక్కన్ ఇంజనీరింగ్ వర్క్, చాగలమర్రి ) దంపతుల ఏకైక పుత్రుడు శ్రీనివాసులు రెడ్డి, నంద్యాల మండలం బత్తులపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి ల కళ్యాణం మండల కేంద్రమైన దువ్వూరు లో సి. వి. వి. స్వామి కల్యాణ మండపంలో గురువారం జరిగింది.ఈ కల్యాణ వేడుకల్లో తెదేపా రాష్ట్ర ఆవిర్భావ సీనియర్ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఆయన సతీమణి రెడ్యం లక్ష్మి ప్రసన్న, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్యం చెంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి రెడ్యం అరుణా దేవి, తెదేపా జిల్లాఉపాధ్యక్షులు తుమ్మల వెంకట కొండారెడ్డి, తెదేపా నేతలు మంచాల కోనిరెడ్డి,రెడ్యంనాగేశ్వర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులు కలకాలం చూడ ముచ్చటైన జంట గా ఉండాలని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# అత్యంత వైభవంగా శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జీర్ణోద్ధార ప్రతిష్ట

- వేదపండితులతో ప్రత్యేక పూజలు,హోమాలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలో వెలసిన శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జీర్ణోద్దార ప్రతిష్ట వేడుకలు,వేద పండితులతో ప్రత్యేక పూజలు,హోమాలు జరుగుతున్నాయి.మహా కుంభాభిషేక మహోత్సవ వేడుకలలో భాగంగా ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా గురువారం విద్వాన్ శ్రీహరి భట్టాచార్య,ఆలయ ప్రధాన అర్చకులు ఏఆర్ గోవర్ధన్ మరియు వేద పండితులలు దేవాదాయ శాఖ,భక్తుల సహకారంతో వేడుకలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా వేద పారాయణం,విష్ణు సహస్రనామ పారాయణం, స్వస్తి వాచనం, ప్రధాన కలశారాధన,మూర్తి హోమం, గణపతి హోమము,పంచగవ్య స్నానపనము, మనో న్మన ప్రమాణ హోమము, పరిహార హోమము నవ గ్రహ హోమము,మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు కొనసాగాయి.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం, ప్రజల సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఈ వేడుకలు,పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.రమణ మాట్లాడుతూ మహా కుంభాభిషేక వేడుకల్లో స్వామివారి భక్తులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కృపా కటాక్షానికి పాత్రులు కావాలని కోరారు.మాజీ ఆలయ చైర్మన్ బిజె పాండు మాట్లాడుతూ ఆలయంలో జరుగుతున్న వేడుకల్లో భక్తులు,ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలనికోరారు.ఉత్సవవిగ్రహాలదాత రామ కృష్ణమాట్లాడుతూశుక్రవారంప్రసన్నవెంక టేశ్వర స్వామివారి పుష్పపల్లకి ఉత్సవము సాయంత్రం 6.00 గంటలకు అతి వైభవంగా పుష్పాలంకరణ, విద్యుద్దీప అలంకరణతోబళ్ళారిడ్రమ్స్,కోలాటాలు, చెక్క భజనల తోపుష్పపల్లకిఊరేగింపు అంగరంగ వైభవంగాజరుగుతుందన్నారు.కావున ఈ కార్యక్రమం లో భక్తులు పాల్గొనిస్వామివారికృపకుపాత్రులు కావాలని కోరారు.

# కార్తీక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు అన్నదానం

- దాత పెద్దినేని రామాంజులు వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణం ,నీరుగట్టువారి పల్లె,చౌడేశ్వరి సర్కిల్ నందు శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గురువారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షానికి పాత్రులయ్యారు.ఈ సందర్భంగా ఉపవాసంతో వున్న భక్తులకు పి.ఆర్.జె టమోటో వ్యాపారి టిడిపి నాయకులు పెద్దినేని రామాంజులు అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య హాజరయ్యారు.అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్తీక శుద్ద ఏకాదశిని పురస్కరించుకొని స్వామి వారికి మొక్కులు చెల్లించడానికి కఠిన ఉపవాసంతో వచ్చే భక్తులకు అన్నదానం చేయడం పట్ల అభినందనలు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లోమానవ విలువలుపెంపొందిస్తాయన్నారు.అన్న ప్రసాద వితరణ పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పెద్దినేని రామాంజులు మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేయడం పట్ల ఆనందంగా ఉందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని,ఆ పరమశివుడి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించారు.జిల్లా బిసి నాయకులు రామ్మూర్తి మాట్లాడుతూ దైవసన్నిధిలో స్వామి వారిభక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌రామాంజులు,టిడిపిబీసీ సెల్ జిల్లా నాయకులు దుబిగాళ్ల భాస్కర్ పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# నా బిడ్డ వైద్యానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

- దాతలకు బాధితుడి తండ్రి వేడుకోలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఊపిరితిత్తులు పాడెపోయి,తీవ్ర అనారోగ్యంతో బెంగళూరు నగరం,వైట్ ఫీల్డ్ ఏస్టర్ ఆసుపత్రి నందు చికిత్స తీసుకుంటున్న తన కుమారుడు కె.వి.కిరణ్ కుమార్ వైద్యానికి ఆర్థిక సాయం అందించాలని మదనపల్లి పట్టణం,మంజునాథ్ కాలనీకి చెందిన పి.ఆర్.వాసు దాతలను వేడుకున్నారు.స్థానిక ప్రెస్ క్లబ్ నందు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను కూలి పనులు చేసుకుంటున్నానని,తన కుమారుడు బిల్డింగ్ ఎలక్ట్రిషన్ పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడన్నారు. అయితే ఇటీవల తన కుమారుడు జ్వరం బారిన పడి,తీవ్ర అస్వస్థతకు గురయ్యాడన్నారు.దీంతో తాము తిరుపతికి తీసుకెళ్లి వైద్యం చేయించగా వైరస్ కాంణంగా ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయని తెలిపారన్నారు.మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని ఏస్టర్ ఆసుపత్రిలో చేర్పించామన్నారు.ఇప్పటి వరకు 22 లక్షలు వైద్యానికి ఖర్చుకాగా కేవలం రూ.లక్షలు మాత్రమే ఆసుపత్రికి చెల్లించామని,మిగిలిన రూ.13 లక్షల బిల్లులు ఇంకా చెల్లించాల్సి ఉందన్నారు.మరో వారం రోజులు పాటు ఆసుపత్రిలో ఉండాలని వైద్యం సూచించారన్నారు.ఇప్పటికే తన వద్ద ఉన్న డబ్బులే కాకుండా సాయంతో చికిత్స చేయించామన్నారు.ఇక చికిత్స చేయించడానికి తన దగ్గర స్తోమత లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దాతలు స్పందించి తన కుమారుడి వైద్యానికి ఆర్థిక సాయం చేయాలని వేడుకున్నారు.ఎవరైనా సాయం చేయదలుచుకునే దాతలు మదనపల్లె బర్మా వీధి,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబర్ : 62262453698, ఐఎఫ్ఎస్ సీ కోడ్ ఎస్. బి.ఐ.ఎన్ 0020901కు గానీ,9000924458 అనే ఫోన్ పే నెంబరుకిగాని నగదు పంపించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జాయింట్ అకౌంట్ ప్రక్రియ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పోరుమామళ్ల శాఖ ఆధ్వర్యంలో విద్యా దీవెన నూతన ప్రక్రియను రద్దు చేయాలని పోరుమామిళ్ల లోని ప్రభుత్వ కళాశాల ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా కడప విభాగం కన్వీనర్ కోడూరు మల్లి కార్జున మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలగా ప్రభుత్వము తల్లి అకౌంట్స్ లో జగనన్న వసతి విద్య దీవెన (జెవిడీ) నిధులను జమ చేస్తూ వస్తున్నారు.ఈ విడత నవంబర్ 28వ తేదీన జగనన్న విద్యా దీవెన విడుదల చేస్తామని తెలియజేస్తూ ఒక కొత్త ప్రక్రియను తీసుకోవచ్చాం న్నారు, అది విద్యార్థి తల్లితండ్రులు కలిసి జీరో అకౌంట్ ఓపెన్ చేస్తేనే మీకు జె వి డి నిధులు అమలు చేస్తామ న్నారు లేని పక్షంలో మీకు జె వి డి రాదని తెలియజేశారు.దూర ప్రాంతాలలో చదువు తున్న విద్యార్థులు తమ సొంత ఊరికి వచ్చి అకౌంట్ఓపెన్ చేసుకోవాలంటే విద్యార్థులు ఇబ్బందికిగుఅవుతున్నారు. ఈ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) డిమాండ్ చేస్తుంది. విద్యా,వసతి దీవెనలకు ఇన్నాళ్లు తల్లి బ్యాంకు ఖాతాలకు డబ్బులు వేసి, మరల జాయింట్ ఖాతాలు తెంవాలని అంటు జివో జారీ చేయడం దేనికి సంకేతం అని అనుకోవాలో అని విమర్శించారు. ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఈ ప్రభుత్వానికి కనబడటం లేదా అని ప్రశ్నించారు. గతంలో ఏ విధంగా విద్య దీవెన వసతి దీవెన విడుదల చేస్తున్నారో అదే విధంగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా కన్వీనర్ అభిలాష్,నందు, వినయ్,కార్తీక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేలు ప్రైవేటీకరణ ఆపాలని సిఐటియు ఆధ్వర్యంలో రైల్వే కోడూరులో ధర్నా




**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో రైల్వేలు ప్రైవేటీకరణ ఆపాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైల్వే కోడూరులో గురువారం రైల్వే స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, మోనిటైజేషన్ పేరుతో 35 సంవత్సరాల నుండి 99 సంవత్సరాలు వరకు దేశ విదేశీ కార్పొరేట్లకు కారు చౌకగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ,లీజు అగ్రి మెంట్లు, ప్రైవేటీకరణ చేస్తు న్నారని దీన్ని సిఐటియు తీవ్రంగా, వ్యతిరేకిస్తుంద న్నారు. ఇప్పటికే ఎనిమిది యంత్రాలు పరికరాలు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలను, 50 శాతం రైల్వే స్టేషన్లను, 68000 కిలోమీటర్ల రైల్వే లైన్లను, 500 ప్రయాణికుల రైలును, 300 గూడ్స్ రైలను, 12 కష్టరూలాను లీజుల పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర ఉద్యమంత ర్వాత, రైల్వే ఏర్పాటుకు నాటి పెట్టుబడుదారులు ఎవరు ముందుకు రాలేదని, ప్రజలు పెట్టుబడితో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిందన్నారు. 13,500 ప్రయాణికుల రైళ్లు దేశంలో నడుస్తున్నాయని, గూడ్స్ రైలు 9200 నడుస్తున్నాయని, 7400 రైల్వే స్టేషన్లో ఉన్నాయని, 12 లక్షల పైగా ఉద్యోగులు పని చేస్తున్నారని, కోట్లు విలువ చేసే,12 లక్షలు ఎకరాలు భూమి ఉందని తెలిపారు. రోజుకు మూడు కోట్ల మంది ప్రయాణం చేస్తున్నారన్నారు .రెండున్నర లక్షల కోట్లు ప్రతి ఏడాది కి ఆదాయం వస్తుందన్నారు. వందే భారత రైలు తొమ్మిది వివిధ రాష్ట్రాల కలుపుతూ ప్రారంభించారని, విజయవాడ చెన్నైకి, టికెట్ ధర 1200 నుండి 2500 వరకు ఉందని, దీంట్లో ప్యాసింజర్ బాక్సులు వేయలేదని, పేదలు ప్రయా ణించలేరని, ధనవంతుల కోసం ప్రారంభించిన రైళ్లు అని విమర్శించారు. రైల్వేలో నూటికి 47% సబ్సిడీ ఇస్తున్నారని తెలిపారు. పేదల కు కారు చౌకగా రవాణా సౌకర్యం రైల్వే ఉందన్నారు. కార్పొరేట్లకు, ప్రైవేట్ పరం చేస్తే, ఇది పేదలకు వర్తిస్తాయా ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో, దాదా 35 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు గా పని చేస్తు న్నారన్నారు. వీరిని రెగ్యులర్ చేయాలి అన్నారు. కేంద్రంలో బడ్జెట్ నిధులు కోత విధించారని, దీంతో మెయింటెనెన్స్ లేక ప్రమాదాలు జరుగుతు న్నాయన్నారు.కావున నరేంద్ర మోడీ చేస్తున్న దుర్మార్గాలను ఎదిరించి పోరాడాలని, వచ్చే ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పి గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే అన్ని రకాల ప్రభుత్వ సంస్థలు, గనులను, ప్రైవేట్ పర్వ చేశారన్నారు. ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం అనుబంధ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంది కాళ్ళ మణి మాట్లాడుతూ, రైల్వేలో రెండు లక్షల అరవై వేలు దళితులు, లక్ష మంది, గిరిజనులు ఉద్యోగాలు చేస్తున్నారని , ప్రైవేట్ పరం జరిగితే, సామాజిక న్యాయం జరగదని తెలిపారు. ప్లాట్ ఫారం పై నడవాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం టికెట్ ధరపెంచేసిందన్నారు. ఇతర చార్జీలు కూడా పెంచిందన్నారు. సరైన మెయింటెన్స్ లేకపోవడం వలన, రైల్వే ప్రమాదాలు జరుగుతున్నాయని అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థలు పరిరక్షణ కోసం పోరాడి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య, సిఐటియు మండల కోశాధికారి, కరతోటి హరి నారాయణ, సిఐటియు మండల సహాయ కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు. కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి. పెం చలయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మద్దిల ప్రసాదు,ఆటోవర్కర్స్ యూనియన్‌సిఐటియునాయకులు,నాగిపోగు పెంచలయ్య,ఆంధ్రప్రదేశ్‌రైతు సంఘనాయకులు ,సిహెచ్. హరిప్రసాద్. సిఐటియు మండలనాయ కులు,ఎం సుబ్బరాయుడు, అంకయ్య, కే. కేశవులు, శివారెడ్డి, గొంజపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి

నిండు ప్రాణాన్ని కాపాడండి – మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ రత్నాలు చేసి ప్రాణదాతలు కావాలని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణరావు తెలిపారు.ప్రాణాన్ని పోసేందుకు వైద్యుడే అవ్వాలా రక్తాదాతగా నువ్వు మారితే సరిపోలా ..!మే ఐ హెల్ప్ యు గురు వారంజమ్మలమడుగు రమేష్ హాస్పిటల్ నందు చికిత్స పొంధుతున్న యం.శంసుందర్ం పాజిటివ్ రక్తం అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మెన్ మోరే.లక్ష్మణ్ రావు గారిని సంప్రది ంచగా వారు వెంటనే స్పందించి... యన్.ప్రభుకుమర్ మరియు డి.చైతన్య రెడ్డి అనే వ్యక్తుల చేత ం పాజిటివ్ రక్తాన్ని రమేష్ హాస్పిటల్ నందు రక్తదానం చేయించార ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేయడం వలన అంతకన్నా గొప్ప విషయం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు పాల్గొన్నారురక్త దాతలు అయినటువంటి యన్.ప్రభుకుమర్ మరియు డి.చైతన్య రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుసంప్రదిం చవలసిన నంబర్లు8297253484

# జనసేన పార్టీ రాజకీయకార్యదర్శి శ్రీ హరిప్రసాద్ కుమారుడు వివాహానికి హాజరై జనసేన నాయకులు



**రాజంపేటప్రతినిధి మేజర్ న్యూస్ :** .జనసేన పార్టీ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ కుమారుడు వివాహ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజంపేట పార్లమెంటరీ ఇంచార్జ సయ్యద్ ముక్రం చాన్.మరియు కడప ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్ జనసేన యువ నాయకుడు అబ్బిగారి గోపాల్ పాల్గొని మంగళ వాయిద్యాలు,వేదమంత్రాల మధ్య మూడుముళ్ల బంధంతో ఒకటవుతున్న నూతన వధూవరులు సుఖ సంతోషాలతో దాంపత్య జీవితం వర్ధిల్లాలని కోరుకుంటూ వధూవరులకు ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమం కీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడ హాజరు అవడం జరిగింది

# జిల్లాలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను విజయవంతం చేయాలి

అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో తప్పనిసరిగా నిర్వహణ – ప్రభుత్వ పథకాలను అర్హులకు చేర్చడం ఈ యాత్ర ఉద్దేశ్యం

యాత్ర విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి – జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్





**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాలో త్వరలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహి ంచనున్న నేపథ్యంలో యాత్ర విజయవంతానికి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ లలో నిర్వహించనున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందచేస్తున్న సహాయం, సంక్షేమ పథకాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్ గా, 36 శాఖల జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ అధ్యక్షుడుగా 10,12 మంది అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ప్రచార నిమిత్తం జిల్లాకు 4 వ్యాన్లు రానున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందిస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జనవరి 26 వరకు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాలు ఒక వేడుకగా జరగాలన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలలో అర్హులై లబ్ధి పొందని వారిని గుర్తించి వారికి అందేలా చేయడం ఈ యాత్ర ఉద్దేశ్యంఅనితెలిపారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను కూడా అర్హులకు అందచేసే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. ఆయుష్మన్ కార్డ్ ఎన్రోల్మెంట్, పిఎం ఉజ్వల ఎన్రోల్మెంట్, కెసిసి కార్డ్స్ ఎన్రోల్మెంట్, పేదలకు గృహాలు తదితర పథకాలన్నీ అర్హులైన లబ్దిదారులకు సంపూర్ణంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగానిర్వహించేందుకుఅన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# జి.ఎం.సిలో 26,27వ తేదిలలో చిత్రకళా ప్రదర్శన



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఈనెల 26, 27వ తేదీలలో స్థానిక జిఎంసి కళ్యాణమంటపం నందు అద్భుతమైన చిత్రకళా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు, ప్రముఖ చిత్రకారుడు నాయని గిరిధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో వివిధ రకాల ఆయిల్ పెయింటింగ్ చిత్రాలు ప్రదర్శింపబడతాయని తెలిపారు. కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరిశా పి ఎస్, స్థానిక శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, ఆర్డీవో రామకృష్ణారెడ్డి, డి.ఎస్.పి విఎంకే చైతన్య లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ఇతర రాష్ట్రాలు, విదేశాలకు మాత్రమే పరిమితమైన చిత్రకళా ప్రదర్శన నేడు అత్యద్భుతంగా రాజంపేటలో నిర్వహిస్తుండడం చేత చిత్రకళాభిమానులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని తిలకించవలసినదిగా ఆయన కోరారు.

# 26న వీఆర్ఏ సంక్షేమ-సేవా సంఘం జిల్లా స్థాయి సమావేశం

ఏపీ వీఆర్ఏ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య వెల్లడి

**వీరపునాయన పల్లి మేజర్ న్యూస్ :** ఈనెల 26వ తేదీన ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సేవా సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఆదివారం ఉదయం పదిగంటలకు చిలకల బావి వద్ద ఉన్న హెూచిమిన్ భవన్ లో నిర్వహిస్తున్నట్లు ఏపీ వీఆర్ఏ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శికొమ్మదిఈశ్వరయ్యతెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 23,000 మంది వీఆర్ఏలు పనిచేస్తున్నారని వీరందరూ కూడా చాలీచాలనివేతనాలతోఉన్నారనిఆవేదన వ్యక్తం చేశారు... చాలామంది వీఆర్ఏలు నామినిలుగా పని చేస్తున్నారని వారందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. వీఆర్ఏలకు పే స్కేలు వర్తింప జేయాలని అలాగే అర్హులైన వేయాలి అని వీఆర్వో లుగా ప్రమోషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు... గౌరవ ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో అలంకార సర్కిల్లో 2018 సంవత్సరంలో వీఆర్ఏల నిరసన దీక్ష వద్దకు వచ్చి తమ అధికారంలోకి వస్తనే మీ వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి నేడు ఆ హామీని నాలుగు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. భవిష్యత్తు కార్యాచరణ రూపొ ందించడానికి ఆదివారం కడపలో జిల్లా సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి జిల్లాలోని వీఆర్ఏలు అందరూ తరలిరావాలని పిలుపు నిచ్చారు.. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి పుల్లయ్య, వీఆర్ఏలు మనోహరు తదితరులు పాల్గొన్నారు.



# పాదాచారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్టీసీ ఇన్ గెట్ అవుట్ గెట్

**మైదుకూరు మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఆధ్వర్యంలో మైదుకూరు డిపో మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్య దర్శి ఏ.వి. శివరామ్ లు మాట్లాడుతూ మైదుకూరు నందు ఉన్న ఆర్టీసీ బస్టాండ్ నకు సంబంధించిన ఆర్టీసీ యాజమాన్యం అనాలోచిత నిర్ణయాల వల్ల పాదాచారుల ప్రాణాలతోచెలగాట మాడుతున్నార న్నారు. బస్సు స్టాండ్ నకు సంబంధించిన ఇన్ గేట్, అవుట్ గెట్ బస్టాండ్ ప్రారంభ దశ నుంచి ఉన్న వాటిని ఈ మధ్యకాలంలో ఆర్టీసీ యాజమాన్యం అనాలోచిత నిర్ణయం వల్ల ఇన్ గేట్ ని అవుట్



గేటుగా, అవుట్ గెట్ ని ఇన్ గేటుగా మార్చడం జరిగిందన్నారు. ఇప్పుడు నిర్ణయించిన అవుట్ గేటు చాలా ఇరుకుగా ఉండటం వల్ల, నిరంతరం రద్దీగా ఉండటం వల్ల పాదాచారుల ప్రాణాలు హరించే విధంగా తయారయ్యాయి అని వారు అన్నారు. ఈ మధ్య కాలంలోనే ఎన్నో యాక్సిడెంట్లు కావడం జరిగింది ఇప్పటికైనా అధికారులు స్పందించి గతంలో ఉన్న మాదిరిగా ఇన్ గేటును, అవుట్ గేటును యధా స్థానంలోనే ఉంచాలని కోరుతూ వారు వినతిపత్రం సమర్పించారు. దానికి డి.ఎం. శ్రీనివాసరావు స్పందిస్తూ శనివారం లోపల అధికా రులతో చర్చించి ఇన్ గేట్, అవుట్ గెట్ ను గతంలో మాదిరిగానే చేపడుతామని హామీ ఇవ్వడం జరిగింది. శనివారం లోగా గతంలో మాదిరిగానే ఇన్ గెట్ అవుట్ గేట్ నిర్వహించాలని లేకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పి. భాస్కర్, రైతు సంఘం నాయకులు పెద్ద పుల్లయ్య, గోశెట్టి రామ్మూర్తి, భవన నిర్మాణ సంఘం నాయకులు బంగారు కొండయ్య, శేఖర్ యువజన సంఘం నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అరుణ్ బిల్డర్స్ ప్రారంభోత్సవం

**– ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదన పల్లి పట్టణం నందు అరుణ్ బిల్డర్స్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం అట్టహా సంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ అరుణ్ తేజ భవన నిర్మాణ రంగంలో దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. యువత తమ అభిరుచికి కలిగిన రంగంలో దూసుకుపోతున్నారని కితాబునిచ్చారు. ప్రస్తుతం మదనపల్లి పట్టణం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని,ప్రజలకి ఇప్పుడు అరుణ్ బిల్డర్స్ రూపంలో ఒక మంచి అవకాశం లభించిందన్నారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ యువకుడు, ఉత్సాహ వంతుడు,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు అరుణ్ తేజ్ ఇప్పటికే అందరికీ సుపరిచితుడని అన్నారు. అనతి కాలంలోనే ఆయన అరుణ్ బిల్డర్స్ స్థాపించడం అతని పట్టుదలకు నిదర్శనన్నారు. ఆ భగవంతుడు ఆశీస్సులతో అరుణ్ బిల్డర్స్ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నాదెండ్ల అరుణ్ తేజ మాట్లాడుతూ వినియోగదారుల బడ్జెట్ దృష్టిలో ఉంచుకొని అత్యంత అద్భుతమైన ఇళ్లను నిర్మించి ఇవ్వడమే మా ప్రత్యేకత అన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొరస్వామి నాయుడు,సోమశేఖర్ నాయుడు, ఎస్.ఎల్.వి రఘు బావాజాన్,ప్రణయ్ రాయల్,హెూటల్ శంకర,బండి అమర తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో ఘనంగా ది ఆప్టికల్స్ షాప్ ప్రారంభోత్సవం

**– ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదన పల్లి పట్టణంలోఅధునాతన హంగులతో ది ఆప్టికల్స్ షాప్ ప్రారంభమైంది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రార ంభించడం జరిగింది. ఈ సంద ర్భంగా డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ ది ఆప్టికల్స్ షాప్ అత్యాధునిక సాంకేతికత,సరికొత్త హం గులతో రూపుదిద్దుకొందని కితాబు నిచ్చారు. ఇందులో భాగంగా షాప్ నిర్వాహకులు నరసిం హులుకు శుభాకాంక్షలు తెలిపి,వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహ కులు నరసింహులు మాట్లాడుతూ తమ షాపు నందు అనుభవం కలిగిన ఆప్తోమెటరిష్ట్ మహాదేవ అందుబాటులో ఉండి కంటి సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం మా ప్రత్యేకత అన్నారు. అంతేకాకుండా కంటి పరీక్షల అనంతరం అద్దాలు,లెన్స్ ఒక జత కొంటే మరొక జత ఉచితంగా అందజేయడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవకార్యక్రమంలోవైఎస్ఆర్సిపి నాయ కులుసాయిశేఖర్‌రెడ్డి,నాగరాజరెడ్డి,చక్రి పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం

**– ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో గురు వారం ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర విద్యార్థులకు ఓటు హక్కుపై మరియు నమోదు గురుంచి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెబ్ సైట్ నందు అన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసు కోవచ్చునని,ఓటర్ హెల్ప్‌లైన్ యాప్(వీహెచ్ఏ)ను మొబైల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని కూడా ఈ సేవలను పొంద వచ్చునన్నారు. ఇదే కాకుండా స్థానిక బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ),ఓటరు నమోదు అధికారి (ఈఆర్వో)ను కలసి సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి అందజేయాల్సి ఉంటుంది. ఓటరు నమో దు కోసం కొత్తగా దిగిన ఫొటోతో పాటు అడ్రస్,బర్త్ డీటెయిల్స్ కోసం పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు,పాన్‌కార్డు,డ్రైవింగ్ లైసెన్స్, విద్యుత్ బిల్లు డిమాండ్ నోటీసు,గ్యాస్/ బ్యాంక్ పాసుపుస్తకాలు వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు. దేశ భవిష్యత్ ప్రతి విద్యార్థి చేతిలో ఉందని,ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు వచ్చిన తరువాత తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో కురబలకోట తహసీల్దార్ భీమేశ్వర రావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములకలచెరువు మండలంలో ఎడతెరిపిలేని వర్షం...

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి మొదలైన వర్షం గురువారం రాత్రి వరకు వదలకుండా కురుస్తూనే ఉంది. రాత్రింబగళ్లు విడవకుండా వర్షం పడుతుండడంతో ప్రజా జీవనానికి అంతరాయం ఏర్పడింది. మండలంలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ప్రజలు రోడ్లపైకి రాకపోవడంతో రోడ్లు నిర్మాణస్యంగా మారాయి. సెప్టెంబర్ మాసంలో వానలు అంతంతమాత్రమే కురువగాఈనెలలోవర్షాలు సమృద్ధిగా పడుతున్నాయి. ప్రస్తుతం పడుతున్న వర్షాలతో పంటల సాగుకు మంచిసానుకూలతకలుగనుంది. వర్షం దాటికి రైతులు పంట పొలాల్లోకి వెళ్ళనివ్వకుండా కురవడంతో టమోటా రైతులు పొలాల మీదే వదిలేశారు.



వర్షం దాటికి చెరువును తలపిస్తున్న రోడ్డు

# రైతులకు, ప్రజలకుసౌకర్యవంతంగా అండర్ బైపాస్ ప్రాసెస్ నిర్మాణం ఉంటుంది

**– ఎన్ హెచ్.67 రహదారి అధికారి నరసింహారెడ్డి**



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రైతులకు, ప్రజలకుసౌకర్యవంతంగా ఉండే విధంగానే మైదుకూరు వెలుపల సరాయిపల్లి మీదుగా వెళ్లే కంభం, కమలాపురం రోడ్డుపై అండర్ బైపాస్ ప్రాసెస్ నిర్మాణం ఉంటుందని ఎన్ హెచ్.67 రహదారి అధికారి నరసింహారెడ్డి తెలిపారు. నిన్నటి దినం పైన తెలిపిన రోడ్డు సమస్య కోసం రైతులు, పలు గ్రామాల ప్రజలు, రైతు సేవాసమితి ఆధ్వర్యంలో సమస్య ఉన్న ప్రాంతంలో ప్రాంతంలో జరిగిన ఆందోళనకు ఫోన్లో హామీ ఇచ్చిన హెచ్ జిల్లా ప్రధాన అధికారి ఇచ్చిన హామీ మేరకు ఆందోళనకారులతో చర్చల్లో పాల్గొన్న నరసింహారెడ్డి తెలిపారు. జరిగిన చర్చల్లో రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షులు ఏవి .రమణ. బి కొత్తపల్లి మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, స్వరాయిపల్లి చంద్ర ఓబుల్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పంతగాని నివాసంలో బొక్కసం చలపతి జన్మదిన వేడుకలు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ నివాసంలో వై కోట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొక్కసం చలపతి జన్మదిన వేడుకలను భారీ ఎత్తున ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం పంతగాని నరసింహ ప్రసాద్ నివాసంలో భారీ కేకును కట్ చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు, శ్రేయోభిలాశులకు పంచిపెట్టారు, ఈ సందర్భంగా పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ బొక్కసం చలపతి మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి వీరాభిమానిగా పనిచేస్తూ అందరి మన్నలను పొందారని అన్నారు. అనంతరం ఆయనను పూలమాలలతోనూ శాలువాలతో పంతగాని నరసింహ ప్రసాద్, అభిమానులు బొక్కసం చలపతిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొక్కసం సునీల్, బీసీ నాయకులు అమర్, కస్తూరి దినేష్ నాయుడు, దళిత నాయకులు కూని చంద్రయ్య, చిగురుపాటి శంకరయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సిబ్బంది విద్యుత్ ప్రమాదలపై అప్రమత్తంగా ఉండాలి...



**కలసపాడు మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ ట్రాన్సఫార్మర్లను నిర్వహణ చేయని ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించుటకు అవసరమైన కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయుటకు ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడంలో భద్రత నియమాలు తీసుకుంటామని తెలియజేస్తూ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.తదుపరి విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ పోరుమామిళ్ల సబ్ డివిజన్ పరిధిలోని పోరుమామిళ్ల కలసపాడు, కాశినాయన, బి.కోడురు మండలాల క్షేత్రస్థాయి అధికారులు మరియు సిబ్బందితో పోరుమామిళ్ల లోని సిసిఆర్ కాంప్లటక్స్లు లో సమావేశమై కిందవిధంగా తెలియజేశారు. కేటాయించిన ప్రదేశాల్లో నివాసాలు ఉండని ఉద్యోగులకు సంస్థ చెల్లిస్తున్న ఇంటి అద్దె భత్యం ఆపివేయాలని ఆదేశించారు. ప్రాణం చాలా విలువైనది, ఒక ఇంటి పెద్దని కోల్పోతే ఆ కుటుంబ సభ్యులు పడే వేదన, ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి... ప్రతి దానిపై ప్రభావం చూపుతుందని తెలియజేస్తూ విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా కింద స్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు ప్రతి ఉద్యోగి పనిచేయాలని తెలిపారు. విద్యుత్ పనులు చేసేటప్పుడు బదత్ర నియమాలు పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ అంతరాలు అధికంగా ఉన్నాయి. ఒక నెల టైం ఇస్తున్నాను అంతరాయాలు తగ్గించుటకు అవసరమైన పనులు చేయండి. రేపు నెల మరలా వస్తాను, అప్పటికి పురోగతి లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజల విద్యుత్ సమస్యల పై సకాలంలో స్పందించండి.... వినియోగదారుడు తమ విద్యుత్ సమస్యలపై వచ్చినప్పుడు క్షేత్ర స్థాయిలోని సిబ్బంది, అధికారులు వారితో మమేకమై మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను సావధానంగా విని పరిష్కరించి సంస్థపై ప్రజలలో సంతృప్తికరస్థాయిని పెంచాలని తెలియజేశారు. ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ అల్లుకున్న తీగలను తొలగించండి.ట్రాన్సఫార్మర్ల వైఫల్యాల నిర్మూలించండిలైన్ల కు అడ్డువచ్చిన చెట్ల కొమ్మలను కత్తిరించి అవసరమైన పనులు ముందస్తుగా చేసి అంతరాయాలు లేని నిరంతర నాణ్యమైన 24/7 గంటల విద్యుత్ సరఫరా చేయండి.కేటాయించిన ప్రదేశాల్లో నివాసాలు ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండండి. సిబ్బంది విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటు, విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులు చేసి విద్యుత్ ప్రమాదాలను నియంత్రించాలని తెలిపారు.విద్యుత్ చౌరన్ని అరికట్టండి. వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోండి. 4 మండలాల్లో 2కోట్ల 10 లక్షల రూపాయల మేర బకాయిలు ఉన్నాయి విద్యుత్ బకాయిల వసుళ్ళపై దయ చూపించే స్థితిలో లేము ఏ రోజుకు ఆ రోజు డబ్బులు చెల్లించి విద్యుత్ విక్రయించి వినియోగదారులకు పంపిణీ చేస్తున్నాము. కావున విద్యుత్ బకాయిల వసూళ్లపై ప్రాధాన్యతతో దృష్టి సారించండి. కష్టపడి పనిచేయండి.పనితీరు మెరుగుపరుచుకోండి.పని చేయని వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. తదుపరి లైన్లలో ప్రవహించే విద్యుత్ని గుర్తించే ఇండక్షన్ టెస్టర్లను సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మైదుకూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామిరెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాయక్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకుని మహిళ బలవన్మరణం..

– పుట్టింటికి వచ్చి ఆత్మహత్య చేసుకోవడంతో కలకలం..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** రాయచోటి మహిళ అంగళ్లలోని పుట్టింటికి వచ్చి ఉరి వేసుకుని బలవను మరణం చెందిన విషాదకర సంఘటన గురువారం తీవ్ర కలకలం రేపింది. మహిళ ఆత్మహత్యకు సంబంధించి ముదివేడు పోలీసులు మృతురాలి కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి కి చెందిన కె రాజశేఖర్ భార్య నాగమణి (35) బ్రతుకుతెరువు కోసం భర్త మూడేళ్ల క్రితం కువైట్ వెళ్లిపోవడంతో తన ముగ్గురు పిల్లలను పోషించుకుంటూ నాగమణి ఇంటి పట్టునే ఉంటోంది. ఇదిలా ఉండగా కురబలకోట మండలం అంగల్లులో ఉంటున్న తన సోదరుడు మహేష్ ఇంటికి నోముల పండుగ కోసం తన పిల్లలను కూడా వెంట తీసుకు రాకుండానే బుధవారం వచ్చింది. ఇంతలో ఏమి జరిగిందో ఏమో.. గురువారం మధ్యాహ్నం ఇంటి పడక గదిలో మోల్డింగ్ కమిటీ చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి ఆమెను ఉరి నుంచి తప్పించి వెంటనే 108 వాహనంలో చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఆమెకు మెరుగైన వైద్య చికిత్సలు అందించే లోపే కన్ను మూసింది. నాగమణి చనిపోయిన విషయం తెలుసుకున్న కుటుంబీకులు కన్నీరు మున్నేరుగా విలపించారు. కాగా నాగమణి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న ముదివేడు పోలీసులు ఘటనా స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచిన అనంతరం పోస్టుమార్టం కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆమె ఆత్మహత్యకు గల కారణాలు దర్యాప్తులో తేలాల్చి ఉందని పోలీసులు తెలిపారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

ట్రాన్స్ఫార్మర్లను నిర్వహణ చేయని లైన్మెన్ల పై చర్యలు తీసుకోండి – జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ రమణ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించుటకు అవసరమైన కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయుటకు ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని తెలిసిందని, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడంలో భద్రత నియమాలు తీసుకుంటామని తెలియజేస్తూ ప్రజలు సహకరించాలనిజిల్లా విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ విజ్ఞప్తి చేశారు పోరుమామిళ్ల సబ్ డివిజన్ పరిధిలోని పోరుమామిళ్ల కలసపాడు, కాశినాయన, బి. కోడురు మండలాల క్షేత్రస్థాయి అధికారులు మరియు సిబ్బందితో పోరుమామిళ్ల లోని సిసిఆర్ కాంప్లటక్స్లులో సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటాయించిన ప్రదేశాల్లో నివాసాలు ఉండని ఉద్యోగులకు సంస్థ చెల్లిస్తున్న ఇంటి అద్దె భత్యం ఆపివేయాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా కిందిస్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని అని తెలిపారువిద్యుత్ పనులు చేసేటప్పుడు బదత్ర నియమాలు పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ అంతరాలు అధికంగా ఉన్నాయని వాటి విషయంలో పురోగతి వినకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు విద్యుత్ వినియోగ దారులతో అధికారులు మరియు సిబ్బంది వారితో మర్యాద పూర్వ కంగా ప్రవర్తించాలని సంస్థపై ప్రజలలో నమ్మకాన్ని పెంచాలన్నారుట్రాన్స్ఫార్మర్ల చుట్టూ అల్లుకున్న తీగలను తొలగించాలన్నారు విద్యుత్ లైన్ లకు అడ్డువచ్చిన చెట్ల కొమ్మలను కత్తిరించి అంతరా యాలు లేని నిరంతర నాణ్య మైన 24/7 గంటల విద్యుత్సరఫరా చేయాల న్నారు.విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలన్నారు వాలి పోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోండి.. 4 మండలాల్లో 2కోట్ల 10 లక్షల రూపాయల మేర బకాయిలు ఉన్నాయని కావున విద్యుత్ బకాయిల వసూళ్లపై ప్రాధాన్యతతో దృష్టిసారించాల న్నారు. కష్టపడి పని చేయాలని అలాగే పనితీరు మెరుగు పరుచకోవాలని,పని చేయని వారి పై చర్యలు తప్పవనిహెచ్చరించారు. ఈసమావేశంలో మైదుకూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ రామిరెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాయక్ , ఎఇ లు, అకౌంట్స వారు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రదేశాల్లో కూంబింగ్

సిద్దవటం రేంజర్ కళావతి

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సమస్యాత్మక ప్రదేశాల్లో కూంబింగ్ నిర్వహించినట్లు సిద్దవటం రేంజర్ కళావతి అన్నారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ గత రెండు రెండు రోజులుగా గొల్లపల్లి, రోళ్లబొడు, సిద్ధవటం బీటుల్లో గొల్లపల్లి సెక్షన్ సిబ్బందితో కలిసి సమస్యాత్మక ప్రదేశాల్లో కూంబింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. సవర్ల బావి, పాతాల బండ, రాయల చెరువు, మంచి రేవులు, రణం గుంతలు, నరుకుడు బండ, చెంచల చెలిమి, ఉప్పుగుంతలు ప్రదేశాల్లో విసృతంగా తనిఖీ చేశామన్నారు. ఎక్కడ స్మగ్లింగ్ ఆనవాళ్ళు కనిపించలేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఒబులేసు, ఫారెస్ట్ బీటు అధికారులు రాజశేఖర్ రెడ్డి, పెంచల్ రెడ్డి, సాహెబ్ బావి, బంగ్లా బావి బేస్ క్యాంప్ ప్రొటెక్షన్ వాచర్స్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నమండెం-వండాడి మండలంలోని వండాడి గ్రామం కదిరివాండ్ల పల్లె కు చెందిన చింతం.వెంకట్రామిరెడ్డి అమెరికా మల్లురమ్మ గుడి నిర్మాణం కోసం 1.50 లక్ష యాబై వేల రూపాయలు విరాళం అందజేశారు.డబ్బులు అందజేస్తున్న వైసీపీ నాయకుడు కదిరి. రంగా రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచులు ముసల్ రెడ్డి,లక్ష్మీ రెడ్డి,కాంట్రాక్టు ర్ సహాదేవా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మేముఉండగా ఎవరు అనాథలు కారు

మేఐహెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్** : పట్టణంలోనిగుర్తుతెలియనివ్యక్తి (60) గవర్నమెంట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా హాస్పిటల్ సిబ్బంది పత్రిక ప్రకటన ఇవ్వగా బంధువులు ఎవరు లేకపో వడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవ డంతో మేఐహెల్ప్యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు.ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, డి.శ్రీరామ్,సుబహన్,సురేష్తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీఅమ్మశరణాలయంలోనివృద్ధులకుసహాయంచేయదలచినఎవ రైనాదాత లు ఉంటేఈనెంబరును8297253484సంప్రదించవలసిందిగా కోరుచున్నారు.

# నాలుగు రోజులు పాటు గండి వీరాంజనేయ స్వామి పవిత్రోత్సవాలు

ఆలయ కమిషనర్ ముకుంద రెడ్డి

**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** 24/11/2023 నుండి 27/11/2023 వరకు గండి వీరాంజనేయ స్వామి పవిత్ర ఉత్సవాలు నిర్వహించబడునని ఆలయ కమిషనర్ ముకుంద రెడ్డి పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ24/11/2023 తేదీసాయంత్రం 6.00 గంటలకు అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభం, అనంతరం అనుజ్ఞ, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనము, రక్షాబంధన ధారణ, ఋత్విక్ వరుణం, మృత్సం గ్రహణం,వాస్త హెూమం, గోష్ఠి జరుగును. నాలుగు రోజులు జరిగే పవిత్రోత్సవాల కార్యక్రమాలను భక్తాదులెల్లరు తిలకించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా పిలుపునిచ్చారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక మాస ఏకాదశి



**రామాపురం మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో మొదటిగా వచ్చే ఏకాదశి పవిత్రమైనదిగా భావించి మండలంలోని వివిధ పుణ్యక్షేత్రాలలో ఏకాదశి పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు ముఖ్యంగా మండలంలోని బండపల్లి టోల్ ప్లాజా వద్ద కంబారాయుని గుట్టపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు దేవాలయంలో ద్వాదశి జ్యోతిర్లింగాలయాల్లో ఏకాదశినీ కార్తీక మాస దీపాలంకరణలతో భక్తులు తండోపతండాలుగా స్వామి సన్నిధికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు వచ్చిన భక్తాదులకు అసౌకర్యాలు లేకుండా ఆలయ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి భారతమ్మలు దగ్గరుండి చూస్తున్నారు అంతేకాక మండలంలో గువ్వల్లచెరువు ఘాట్రోడ్లోని భవాని శంకరాలయం కల్పనాయిని చెరువులోని కల్ప నాదేశ్వరుని ఆలయం రామాపురంలోని హరిహరాలయం సస్తినాపురంలోని మూలస్థానేశ్వర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తాయి కార్తీక మాసంలో మొదటిగా వచ్చే సోమవార విశిష్టతను గురించి ముక్కోటి బసిరెడ్డి వివరిస్తూ కార్తీకమాసం శివకేశవులకు చాలా ప్రీతిపదమైన మాసం. ఈ మాసంలో తొలిగా వచ్చే కార్తీకశుద్ధ ఏకాదశికే భోధన ఏకాదశి, దేవ-ప్రభోధిని ఏకాదశి, ఉత్థాన ఏకాదశి అని పేర్లు. ఆషాడ శుద్ధ ఏకాదశి అంటే తొలి ఏకాదశి రోజున శయనించిన శ్రీమహావిష్ణువు ఈ ఏకాదశి రోజునే యోగనిద్ర నుండి మేల్కొనే రోజు కాబట్టి ఇది ఉత్థాన ఏకాదశిగా అయ్యింది. దీనినే హరి-భోధిని ఏకాదశి అని కూడా అంటారు. తొలి ఏకాదశి నాడు ప్రారంభమైన చాతుర్మాస్య వ్రతం ఈ ఏకాదశితో ముగుస్తుంది. ఈ రోజు శ్రీమహావిష్ణువుకు శ్రీ మహాలక్ష్మికి వివాహం జరిగిన రోజుగా భావిస్తారు. ఉత్థాన ఏకాదశి నాడే దేవదానవులు పాలసముద్రాన్ని చిలికినట్టు పురాణాలు పేర్కొన్నాయి. మహాభారత యుద్ధంలో భీష్ముడు ఈ ఏకాదశినాడే అస్త్ర సన్యాసం చేసి, అంపశయ్య మీద శయనించాడు. ఈ రోజున ఉపవాసం ఉండి, విష్ణువును పూజించి, రాత్రి జాగరణ చేసి, మరునాడు ద్వాదశి ఘడియలు ఉండగానే విష్ణుపూజ చేసి, పారణ చేసి (భోజనం చేసి) వ్రతాన్ని ముగించాలి. ఈ ఏకాదశి మహత్యాన్ని గురించి బ్రహ్మదేవునికి నారద మహర్షికి మధ్య జరిగిన సంభాషణ స్కందపురాణంలో కనిపిస్తుంది. కార్తిక శుద్ధ ఏకాదశి పాపాలను హరిస్తుంది. 1000 అశ్వమేధ యాగాలు, 100 రాజసూయ యాగాలు చేసిన పుణ్యం లభిస్తుంది. కొండంత పత్తిని ఒక చిన్న నిప్పురవ్వ ఎలా కాల్చి బూడిద చేస్తుందో అలాగ ఒక జీవుడు, తన వేలజన్మలలో చేసిన పాపాలను కాల్చివేస్తుంది ఈ ఏకాదశి ఉపవాస వ్రతం. ఈ రోజు చిన్న మంచిపని (పుణ్యకార్యం) చేసినా, అది మేరు పర్వతానికి సమానమైన పుణ్య ఫలితం ఇస్తుంది. ఈ ఏకాదశి వ్రతం చేసినవారికి సాధించలేనివి ఏమిఉండవు.ఏకాదశి నాడు ఉపవాసం ఉన్నవారికి ధాన్యం, సంపదలు, ఉన్నతస్థానం కలగడంతో పాటు పాప పరిహారం జరుగుతుంది. పుణ్యక్షేత్ర దర్శనాలు, యజ్ఞయాగాలు, వేదం చదవడం వల్ల కలిగిన పుణ్యానికి కోటిరెట్ల పుణ్యం ఒక్కసారైన ఈ ఏకాదశి ఉపవాస వ్రతం చేసిన వారికి లభిస్తుందని బ్రహ్మదేవుడు నారదునితో పలుకుతాడు. ఇంకా ఈ వ్రతంలో ఒకరికి చేసే అన్నదానం వలన సూర్యగ్రహణ సమయంలో పవిత్ర గంగాతీరాన కోటిమందికి అన్నదానం చేసినంత ఫలితం లబిస్తుంది. వస్త్రదానం చేయడం వలన, పండ్లు, దక్షిణతోకూడినతాంబూలాన్ని పండితులకు ఇవ్వడం వలన ఈ లోకంలోనే గాక మరణానంతరం పరలోకంలో కూడా సర్వసుఖాలు లభిస్తాయి. బ్రహ్మాది దేవతలు, యక్షులు, కిన్నెరులు, కింపురుషులు, మహర్షులు, సిద్దులు, యోగులు అందరూ విష్ణులోకంచేరికీర్తనలతోనూ,భజనలతోనూ, హోంతులతోనూశ్రీమహావిష్ణువునునిద్రలేపుతారు. అందువల్లఉత్థానఏకాదశిరోజునఎవరు శ్రీ మహావిష్ణువుకు హారతి ఇస్తారో వారికి అపమృత్యు దోషం తొలగిపోతుందని ధార్మిక గ్రంధాలు చెప్తున్నాయి.

# నియోజకవర్గ అభివృద్ధి టిడిపి నాయకులకు కళ్ళకు కనిపించలేదా : ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రొద్దుటూరు టిడిపి నాయకులకు కనిపీయడం లేదా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం స్థానిక మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ హయాంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి మహర్దశ అని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి ఎమ్మెల్యే గా గర్వపడుతున్నానని వివరించారు. త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపబోతున్నానని తెలిపారు. త్రాగునీటి పైపుల ఏర్పాటు కోపమే టిబి రోడ్డులో రోడ్డు పగులగొట్టి పైపుల ఏర్పాటు చేశామని, త్వరలోనే రోడ్డు వేయడం జరుగుతుందని వివరించారు. టిడిపి నాయకులు రోడ్డు లేదని మాట్లాడటం సమంజసం కాదన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో





ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వివిధ శాఖల ద్వారా ఏప రోడ్డు వేశామో తెలపాలని, అది ఇష్టం లేని పక్షంలో కనీసం ఎక్కడ రోడ్డు వేస్తే బాగుంటుందని సద్విమర్శ చేయాలని సూచిం చారు. తెలుగుదేశం పార్టీ వారివి కేవలం మాటలే కానీ చేతలు ఏమీ లేవన్నారు. గతంలో ఎంపీ గ్రాంట్స్ 20 లక్షల నిధులతో సోమాపురం గ్రామంలో లో లెవల్ బ్రిడ్జ్ పనులు తాను చేస్తే అది అసంపూర్తిగా వుందని, ప్రస్తుతం నెల రోజుల క్రితం వారు తనను తిరిగి కలిసి లో లెవల్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని, అర్కటవేముల, సోమాపురం గ్రామాలు రెండింటిలో బ్రిడ్జ్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత గుర్తించి 1 కోటి 10 లక్షల రూపా యలు కలెక్టర్ ద్వారా ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి, త్వరలోనే వాటిని పూర్తి చేయిస్తామని, ఇద్దరు కాంట్రాక్టర్లతో పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. నరసింహాపురంరోడ్డు,కల్లూరుచెన్నమరాజుపల్లె రోడ్డు, చెన్నమరాజుపల్లెగాదెగూడూరు,పొట్టిపాడు- కుమ్మరపల్లె రోడ్డు నిర్మాణంలో వున్నాయని తెలిపారు.

# నంగలి లాకప్ డెత్ కేసు నిర్ధారణ..

## కష్టడి మృతికి కారణమైన ఎస్ఐ ప్రదీప్ సింగ్ సహా ముగ్గురు పోలీసులపై హత్య కేసుగా ఎఫ్ఐఆర్ నమోదు..

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**
కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా ములబాగల్ సమీపంలోని నంగిలి పోలీస్ స్టేషన్లో గత సెప్టెంబర్ నెల 4న పోలీసుల మృతి చెందిన ఆంధ్రప్రదేశ్, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు మదనపల్లి మండలం, ఆవులపల్లె గ్రామం నెల రాజు గాని పల్లి కు చెందిన 24 ఏళ్ల మునిరాజు లాకప్ డెత్ లో మృతి చెందడం పాఠకులకు విధితమే. ఈ ఘటనపై కోలారు జిల్లా ఎస్పీ నారాయణ డీఎస్పీ తో కేసు నమోదు చేయించి మృతుడికి న్యాయం జరిగే లా చర్యలు తీసుకున్నారు. అలాగే మెజిస్టీరియల్ ఎంక్వయిరీ చేయించడంతో దర్యాప్తు చేసిన ముల బాగిల్ డీవైఎస్పీ నంగలి పోలీసులు మునిరాజును పోలీస్ స్టేషన్లో లాకప్పులో ఉంచి కొట్టడంవలన చనిపోయాడని నిర్ధారించారు. కాగా చోరీ కేసుకు సంబంధించి ముల్‌బాగిలు తాలూకా నంగలి పోలీసులు మునిరాజు, బాలాజీలను ఆగస్ట్ 24 నుంచి సెప్టెంబర్ 5 వరకు పోలీస్ స్టేషన్‌లో కాకుండా మరెక్కడో అక్రమంగా ఉంచారని నివేదికలు ఎస్పీకి డి.ఎస్.పి సమర్పించారు. ఇంత పెద్ద ఘటన జరిగినా నంగిలి ఎస్ఐ మరియు సిబ్బంది ఉన్నతాధికా రులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ములబాగిలు డీవైఎస్పీ అక్టోబర్ 17న అదనపు జిల్లా రక్షణ అధికారికి ఇచ్చిన విచారణ నివేదికలో పేర్కొన్నారు. ఈ ఘటనలో అప్పటి నంగలి ఎస్ఐ ప్రదీప్‌సింగ్ పీసీ మంజునాథ్ ఏ2, పీసీ మహంతేషా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, బాధ్యతా రహిత్యంగావ్యవహరించారన్నారు.నంగలి పోలీస్ స్టేషన్‌లో అదనపు జిల్లా రక్షణ అధికారి విబి భాస్కర్ ఫిర్యాదు మేరకు బి పూజారి ఎంపై ఐపిసి సెక్షన్లు 342 మరియు 343 కింద ఎఫ్ఐఆర్ నమోదుచేశారు.







# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఓటేసే ముందు జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని ఆప్కాబ్ పర్సన్ ఇంచార్జ్ మల్లెల ఝాన్సీ రాజారాం రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం గురువారం పొద్దుటూరు మండలం కొత్తపల్లె సచివాలయం 2 జరిగిన కార్యక్రమంలో మన ప్రియతమ శాసన సభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆదేశానుశారం అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజలతో జగనన్న ప్రభుత్వా ము ఇచ్చిన పథకాల గురించి వివరించారు. అనంతరం కొత్తపల్లి సచివాలయం 2 మూడు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు ఎస్ శేఖర్ యాదవ్ ప్రొద్దుటూరు మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఓబయాదవ్, ఎంపీటీసీ సునీత, ఎంపీటీసీ భాషా, కన్వీనర్లు లక్ష్మీనారాయణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, డేవిడ్ వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అక్కినేని నాగచైతన్య పుట్టినరోజు వేడుకలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మత్స్యకారులు,మధ్య అక్కినేని నాగచైతన్య పుట్టినరోజు వేడుకలు.ప్రముఖ యువ సినీ నటుడు అక్కినేని నాగచైతన్య పుట్టినరోజు రోజు వేడుకలు ప్రొద్దుటూరు లోని ప్ మత్స్యకారుల మధ్య కడపజిల్లా అక్కినేని ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నల్లం రవిశంకర్ ఘనంగా నిర్వహించారు. అక్కినేని నాగచైతన్య నటిస్తున్న నూతన చిత్రం" తండేల్" మత్స్యకారులు సముద్రతీరంలో లోకి చేపల వేటకు వెళ్ళినపుడు శ్రీలంక. పాకిస్థాన్ తీరా ప్రదేశాలలో ఇతర దేశ సైనికుల దొరికితే వాళ్ళు తీసుకెళ్లి మత్స్యకారుల ను ఏవిధంగా చిత్రహింసలకు గురి చేస్తారో .మరియు మత్స్యకారుల నిజ జీవితంలో ఎదురుకొంటున్న సమస్య ల పై తీస్తున్న సినిమా అక్కినేని నాగచైతన్య "తండేల్"సినిమా అని నల్లం రవిశంకర్ తెలిపారు అక్కినేని అభిమానులు సాయి, బాలు, వెంకటేష్, అనిల్, మురళి, నవీన్ రెడ్డి, ప్రతాప్, రమేష్, మణి, శివ అక్కినేని అభిమానులు పాల్గొన్నారు.



కాశి నాయన మండలం జిల్లా కౌన్సిలర్ యు సుబ్రహ్మణ్యం స్థానిక ఎస్ టి యు కార్యాలయంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012 సంవత్సరము నందు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ విద్యను అందించాలని ఉద్దేశంతో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగింది అయితే ఆనాటి నుండి విద్యను అందించే ఉపాధ్యాయులకు జీతాలను 0 1 0 పద్దు కింద చెల్లించాలని డిమాండ్ ను ప్రభుత్వం నేటి వరకు అమల పరచకుందని ఉపాధ్యాయుల విలపిస్తున్నారు విద్యార్థులు అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ వారి యొక్క బాధ్యతలను వారి సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు కానీ ప్రభుత్వం మాత్రము వారు ఇచ్చినటువంటి వాగ్దానాలను నిర్వచలేదని వెంటనే జీరో ఒకటి జీరో పథకం కింద జీతాలు చెల్లించాలని హెల్త్ కార్డు మంజూరు చేయాలని టీజీటీలకు పీజీటీలకు అబ్రివేషన్ చేయాలని ఎస్ టి యు పక్షాన డిమాండ్ చేశారు